

జీవించేందుకే మనిషి తినాలి
సమాజ సంక్షేమానికి జీవించాలి
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :
janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 4 | సంచిక : 293 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 07-05-2025 | పేజీలు : 6


# ఐకానిక్ అమరావతి

- ప్రతి బిల్డింగ్ డిజైన్ ప్రత్యేకత చాటాలి
- అంతర్జాతీయ సంస్థలతో అమరావతికి బ్రాండ్
- సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో సీఎం



**అమరావతి, మే 6 (జనస్వరం) :** రాజధాని అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, కేంద్ర ప్రభుత్వ సంస్థల నిర్మాణాలు అన్నీ ఐకానిక్‌గా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సీఆర్‌డీఏ అధికారులకు ఆదేశించారు. ప్రతి బిల్డింగ్ డిజైన్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవి ప్రత్యేకతలు చాటాలని చెప్పారు. ఆర్‌బీఐ, ఇన్‌కంట్యాక్స్, నాబార్డ్, ఎల్‌ఐసీ కార్యాలయాల భవనాలను చూస్తేనే ఒక మంచి అభిప్రాయం కలగాలన్నారు. డిజైన్ల విషయంలో అవసరమైతే ఆయా సంస్థలతో సంప్రదించి మన ఆలోచనలు పంచుకోవాలని చెప్పారు. రాజధాని ఎలా ఉండాలన్న దానిపై సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి నిలవాలంటే దాని కోసం అధికారులు ఆలోచనలు, ప్రణాళికలు ఎలా ఉండాలో వివరించారు. గతంలో తన అనుభవాలను ఈ సందర్భంగా వివరించారు. 15 డిజైన్లు పరిశీలించి హైదరాబాద్ హైటెక్ సిటీ భవనాన్ని ఖరారు చేశామన్నారు. 20 ఎయిర్‌పోర్టులు చూసిన తర్వాత శంషాబాద్ ఎయిర్‌పోర్టును నిర్మించామని తెలిపారు. ఎయిర్‌పోర్టుకు 5 వేల ఎకరాలంటే.. నాడు తనను విమర్శించని వాళ్లు లేరని అన్నారు. వాటికి భయపడి వెనక్కి తగ్గితే.. హైదరాబాద్‌కు అలాంటి ఎయిర్‌పోర్టు ఉండేదా? అని ప్రశ్నించారు. ఎక్కడా రాజీపడకుండా పనిచేస్తేనే ఫలితాలొస్తాయని చెప్పారు. అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా నిలవాలంటే ప్రతి ఒక్కరి ఆలోచనలు ఆ స్థాయిలో ఉండాలని సీఎం ఉద్బోధించారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలు రాజధానికి వస్తే అమరావతి ఓ బ్రాండ్ అవుతుందన్నారు.

**పెద్ద సంస్థలను రప్పించాలి.. :**
మూడేళ్లలో రాజధాని కడతాం అని ప్రధాని సమక్షంలో చెప్పామని, అందుకు అవసరమైన వేగం, ప్రణాళిక, విజన్‌తో అడుగులు వేయాలని స్పష్టం చేశారు. విద్య, ఆరోగ్యం, క్రీడా, టెక్నాలజీ రంగాలకు కేంద్రంగా రాజధాని నిలవాలన్నారు. పెద్ద సంస్థలను రప్పించాలని, వెంటపడి ఒప్పించాలని, దానికోసం వాళ్లతో సంబంధాలు పెంచుకోవాలని సూచించారు. బిట్స్ వంటి సంస్థలను తెచ్చేందుకు తన పరిచయాలతో వారిని సంప్రదించానని తెలిపారు.

**క్వాంటమ్ వ్యాలీకి 50 ఎకరాలు: మంత్రి నారాయణ**
గతంలో 64 సంస్థలకు భూములు కేటాయింపులు పూర్తికాగా మంగళవారం మరో 7 సంస్థలకు భూ కేటాయింపులు చేస్తూ సీఆర్డీఏ అథారిటీ నిర్ణయం తీసుకుంది. ఆ వివరాలను మంత్రి నారాయణ మీడియాకు వివరించారు. మొత్తం 71 సంస్థలకు కోర్ క్యాపిటల్ ఏరియాలో 1,050 ఎకరాల కేటాయింపులు జరిగాయన్నారు. మంగళవారం జరిగిన కేబినెట్ సబ్ కమిటీలో పలు సంస్థలకు భూ కేటాయింపులకు ఆమోదం తెలపగా.. వాటికి సీఆర్డీఏ అథారిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. క్వాంటమ్ వ్యాలీకి 50 ఎకరాలు, లా యూనివర్సిటీకి 50 ఎకరాలు, ఇన్‌కంట్యాక్స్ ఆఫీసకు 0.78 ఎకరాలు, ఐఆర్‌సీటీసీకి ఒక ఎకరం, కోస్టల్ బ్యాంక్‌కు 0.4 ఎకరాలు, రెడ్ క్రాస్‌సొసైటీకి 0.78 ఎకరాలు, బసవతారకం క్యాన్సర్ ఫౌండేషన్‌కు గతంలో 15 ఎకరాలు, వైద్య కళాశాల నిర్మాణానికి ఇప్పుడు మరో 6 ఎకరాలను కేటాయించామన్నారు. ఉద్యోగుల నివాసాల టవర్ల నిర్మాణానికి రూ. 1,732.31 కోట్ల పనులకు, రాజధానిలో 190 ఎంఎల్డీ సామర్థ్యం గల వాటర్ ట్రీట్‌మెంట్‌ప్లాంట్‌కు అథారిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. జాతీయ రహదారులకు అనుసంధానం చేసేలా ఇ-13, ఇ-15 రోడ్లను పొడిగించేందుకు నిర్ణయం తీసుకుందన్నారు.


## నదుల అనుసంధానం మోదీ, చంద్రబాబుల లక్ష్యం : నిమ్మల



**పోలవరం, మే 6 (జనస్వరం) :** నదుల అనుసంధానం ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుల లక్ష్యమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఎమ్మెల్యే చిర్రి బాలరాజుతో కలసి పోలవరం ప్రాజెక్టును మంత్రి పరిశీలించారు. ఎగువ కాపర్ డ్యాం, బట్రస్ డ్యాం, డయాఫ్రం వాల్ నిర్మాణంలో జరుగుతున్న గ్రాబ్ కట్టింగ్ పనులను పరిశీలించారు. ప్రాజెక్టు కార్యాలయంలో విదేశీ నిపుణుల బృందంతో సమావేశమయ్యారు. బట్రస్ డ్యాం, డయాఫ్రం వాల్ నిర్మాణాలు త్వరితగతిని పూర్తయ్యేలా, గ్యాప్-1, 2, డయాఫ్రం వాల్ డిజైన్లకు త్వరితగతిన అనుమతులు వచ్చేలా కేంద్రానికి నివేదిక ఇవ్వాలని నిపుణుల బృందాన్ని కోరారు. సమావేశంలో విదేశీ నిపుణులు డేవిడ్ బి.పాల్, జియాన్ ఫ్రాంకో డి సిక్కో, సీన్ హెంచ్‌బెర్గర్, రిచర్డ్ డొనెల్లీ, సీఈ కె.నరసింహమూర్తి, ఈఎన్‌సీ ఎం.వెంకటేశ్వరరావు, పీపీఏ కార్యదర్శి ఎం.రఘురాం, కేంద్ర జల సంఘం అధికారులు సరబ్జిత్ సింగ్ భక్షి, రాకేశ్, తేజ, అశ్వనీ కుమార్ వర్మ, గౌరవ్ తివారీ, హేమంత్ గౌతమ్, సీఎస్ఎంఆర్ఎస్ అధికారులు పాల్గొన్నారు.

## ఆ భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించండి

- అసైన్డ్ భూమిపై సైనికోద్యోగికి సంపూర్ణ హక్కులు లభిస్తాయి
- పదేళ్ల తర్వాత అమ్ముకునేందుకు వారు అర్హులే
- జీవోలు, సీసీఎల్ఏ సర్క్యులర్ ఇదే చెబుతున్నాయి
- తిరుపతి జిల్లా కలెక్టర్‌కు హైకోర్టు ఆదేశం




**అమరావతి, మే 6 (జనస్వరం) :** ఎక్స్ సర్వీసమెన్ కోటా కింద కేటాయించిన భూమిని నిషేధిత ఆస్తుల జాబితా నుంచి తొలగించాలని మాజీ సైనికోద్యోగి చేసుకున్న దరఖాస్తును జిల్లా కలెక్టర్ తిరస్కరించడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం 1993లో జారీ చేసిన జీవో 1117, భూపరిపాలన కమిషనర్ (సీసీఎల్ఏ) 2022 మే4న జారీ చేసిన సర్క్యులర్‌ను పరిశీలిస్తే అసైన్డ్ చేసి పదేళ్లు దాటిని భూమిని విక్రయించుకొనే అధికారం మాజీ సైనిక ఉద్యోగులకు ఉందని స్పష్టం చేసింది. పదేళ్ల తర్వాత ఆ భూములు స్వభావాన్ని కోల్పోతాయని, ఆ భూమిపై సైనికోద్యోగికి సంపూర్ణ హక్కులు లభిస్తాయని పేర్కొంది. సైన్యం నుంచి బయటకు వచ్చిన తర్వాత ఉద్యోగి జీవితానికి భద్రత కల్పించడంతోపాటు దేశానికి సేవలు అందించినందుకు హక్కుగా సైనికోద్యోగులకు భూకేటాయింపు చేస్తారని గుర్తు చేసింది. ఈ నేపథ్యంలో మాజీ సైనికోద్యోగులకు కేటాయించే భూమిని, భూమిలేని నిరుపేదలకు ఇచ్చే అసైన్డ్‌పట్టాతో సమానంగా చూడడానికి వీల్లేదని పేర్కొంది. ప్రస్తుత కేసులో పిటిషనర్‌కు 1994లో మాజీ సైనికోద్యోగి కోటా కింద అసైన్డ్ పట్టా కేటాయించారని గుర్తు చేసింది. 2004తో పదేళ్లకాలం ముగిసిందని తెలిపింది. తహసీల్దార్ నివేదిక, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను పరిగణలోకి తీసుకోకుండానే పిటిషనర్ దరఖాస్తును తిరస్కరిస్తూ కలెక్టర్ ప్రొసీడింగ్స్ ఇచ్చారని ఆక్షేపించింది. 2022 ఆగస్టు 29న జిల్లా కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేసింది. తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం పూలతోట గ్రామ పరిధిలోని సర్వే నం.310/3పి2లోని 3.50 ఎకరాల భూమిని తక్షణం రిజిస్ట్రేషన్ నిషేధిత ఆస్తుల జాబితా 22(ఏ) నుంచి తొలగించాలని తిరుపతి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టీసీడీ శేఖర్ ఇటీవల తీర్పు ఇచ్చారు.

## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 07 మే 2025,
తిథి : శుద్ధ దశమి (ఉ.10:24వ.కు),
నక్షత్రం : పుబ్బ (సా.06:19వ.కు)
బ్రహ్మ ముహూర్తం : తె.04:07ల తె.04:55
రాహుకాలం : మ.12:04ల మ.01:39,
యమగండం : ఉ.07:19ల ఉ.08:54,
వర్జ్యకాలం : తె.00:39 తె.02:38, 08తా తె.02:19ల తె.04:19

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 06 మే 2025,
ఫజర్ : తెల్లవారుజామున గం. 04:39
సూర్యోదయం : ఉదయం గం. 05:54
జొహార్ : మధ్యాహ్నం గం. 12:17
అసర్ : సాయంత్రం గం. 03:29
మఘ్రిబ్ : సాయంత్రం గం. 06:39
ఇష : రాత్రి గం. 07:55





జనస్వరం

**విలేకరులు కావలెను**

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు
రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..
అసక్తి ఉన్న వారు సంప్రదించండి..
సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# కానిస్టేబుల్ కొడుకే మైనింగ్ డాన్

## ఎడిటోరియల్

**- డబ్బుతో రాజకీయం**

**- ఆడంబర లైఫ్ స్టైల్**

**- గాలి జనార్ధన్ రెడ్డి గురించి తెలుసా?**

ఓబుళాపురం మైనింగ్ కేసులో గాలి జనార్ధన్ రెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ సీబీఐ కోర్టు తీర్పు చెప్పింది. దీంతో అసలు ఈ గాలి జనార్ధన్ రెడ్డి ఎవరు అన్న ఆసక్తి అందరిలో ఏర్పడింది. ఆయన పుట్టుకతో శ్రీమంతుడు కాదు.. ఆయన కేవలం ఓ ఓ సాధారణ పోలీస్ కానిస్టేబుల్ కొడుకు. ఆయన తండ్రి చిత్తూరు జిల్లా నుంచి బళ్లారికి వలస వెళ్లారు.

**చిట్ ఫండ్ సంస్థ ఓనర్ – అక్రమాలతో మూతేయించిన ఆర్బీఐ**

బుళాపురం మైనింగ్ కంపెనీ పేరుతో మైనింగ్ వ్యాపారం ప్రారంభించక ముందు, కోల్కతాలోని ఓ కంపెనీ కోసం గాలి జనార్ధన్ రెడ్డి ఇన్సూరెన్స్ పాలసీలు విక్రయించే వారు. ఆ తర్వాత చిట్ఫండ్ సంస్థను ప్రారంభించారు. అందులో ఆయన అక్రమాలకు పాల్పడటంతో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) చర్యలతో దీన్ని మూసేశారు. అయితే అక్కడే ఆయనకు చాలా కిటుకులు తెలిశాయి. వ్యాపారాల్లో, రాజకీయాల్లో జనార్దన్ రెడ్డి సరి కొత్త మార్గాలను అన్వేషించారు.

**మైనింగ్‌లోకి రాక :**

ఇన్సూరెన్స్, చిట్ ఫండ్ కంపెనీలు కలసి రాకపోడంతో మైనింగ్ లోకి వచ్చారు. అనంతపురం జిల్లాలో ఓబులాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) ని స్థాపించి ఇనుము గనుల తవ్వకంలోకి దిగాడు. ఈ కంపెనీ అతన్ని దక్షిణ భారతదేశంలో అతిపెద్ద మైనింగ్ వ్యాపారవేత్తగా నిలబెట్టింది. అతని వ్యాపారం బళ్లారి (కర్ణాటక) ఓబులాపురం (ఆంధ్రప్రదేశ్) ప్రాంతాలలో విస్తరించింది. మొదటగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సాయంతో తన ఓఎంసీ కంపెనీకి మైనింగ్ లైసెన్సులు పొం



దారు. అధికారం అండతో చెలరేగిపోయారు.

**రాజకీయంగా బీజేపీలో కీలక పాత్ర :**

మైనింగ్‌లో బాగా డబ్బు సంపాదించడంతో ఆయన బీజేపీలో చేరారు. 1999లో సోనియాగాంధీ బళ్లారి నుంచి పోటీ చేశారు. ఆమెపై సుష్మస్వ

రాజ్ పోటీ చేశారు. ఆ సమయంలోనే గాలి జనార్దన్ రెడ్డి పేరు వెలుగులోకి వచ్చింది. సుష్మస్వారాజ్ గెలుపు కోసం గాలి జనార్ధన్ రెడ్డి కష్టపడ్డారు. బీభత్సంగా ఖర్చు పెట్టారు. సుష్మా స్వరాజ్ బళ్లారికి వచ్చినప్పుడు జనార్దన్ రెడ్డి ఇంట్లో జరిగే వరమహాలక్ష్మి పూజకి కచ్చితంగా హాజరయ్యేవారు. అదే సమయంలో 1999 నుంచి 2012 మధ్య కాలంలో రెడ్డి సోదరులు – జనార్దన్, సోమశేఖర్, వారి పెద్దన్న కరుణాకర్ రెడ్డి మైనింగ్లో బడా వ్యాపారులుగా ఎదిగారు.

**ఏదైనా లగ్జరీ :**

గాలి జనార్ధన్ రెడ్డి ఏదైనా చేస్తే కోట్లు ఖర్చు పెడతారు. సీబీఐ,ఈడీ ఆస్తులు జప్తు చేసిన తర్వాత కూడా ఆయన తన కుమార్తె పెళ్లిని దేశం మొత్తం ఆశ్చర్యపోయేలా చేశారు. తన కుమారుడ్ని హీరోగా పెట్టి సినిమాలు తీస్తున్నారు. ప్రస్తుతం ఆయన బీజేపీ నేతగా ఉన్నారు. 2024 మార్చి 25న తాను సొంతంగా పెట్టుకున్న పార్టీని బీజేపీలో విలీనం చేసి మళ్లీ బీజేపీలో చేరాడు. బళ్లారి జిల్లాలో బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన జనార్దన్ రెడ్డి, కర్ణాటక రాజకీయాలలో గణనీయమైన ప్రభావం చూపాడు.



**జమ్ము సాయి కల్యాణ్,**
**పొలిటికల్ అనలిస్టు,**
**మేనేజింగ్ డైరెక్టర్,**
**జనస్వరం మీడియా.**

## 12 నుంచి అన్నమయ్య జయంతి ఉత్సవాలు



**పులివెందుల, మే 6 (జనస్వరం) :** పద కవితా పితామహుడు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పరమ భక్తుడు అన్నమాచార్యుల జయంతి మహోత్సవాలు ఈనెల 12 నుంచి 14 వరకు అటు అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక గ్రామంలో, ఇటు అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద మూడు రోజులు పాటు నిర్వహించనున్నట్లు తాళ్లపాక ఆలయాల ఇన్స్పెక్టర్ బాలాజీ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా 12న ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులచే గోష్టి గానం, సప్తగిరి సంకీర్తనలు, నగర సంకీర్తన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శ్రీవారి కల్యాణం ఉంటుందని తెలిపారు. సాయంత్రం 6 గంటల నుంచి సాంస్కృతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. అదేవిధంగా 13, 14 తేదీలలో అన్నమయ్య జన్మస్థలి తాలపాకలో 108 అడుగుల విగ్రహం వద్ద సాయంత్రం 6 గంటల నుంచి 8:30 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. భక్తులందరూ పెద్ద ఎత్తున ఈ ఉత్సవాలకు హాజరై అన్నమయ్య జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అన్నారెడ్డి పేరమ్మ నేత్రదానం



**పులివెందుల, మే 6 (జనస్వరం) :** నియోజకవర్గంలోని వేముల మండలం చింతల జూటూరు గ్రామానికి చెందిన అన్నారెడ్డి పేరమ్మ (80) మరణించడంతో ఆమె కుమారులు లక్ష్మీరెడ్డి, నిరంజన్ రెడ్డి, విశ్వేశ్వర రెడ్డి,కుమార్తె శివకుమారిలు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడంతో టెక్నిషియన్ హరీష్‌తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివదేహం నుండి కార్నియాలను సేకరించి హైద్రాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపించారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసేందుకు ప్రతి కుటుంబం ముందుకు రావాలని, అంధులకు చూపు ఇచ్చి అంధ రహిత సమాజ నిర్మాణం కొరకు కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన నేత్రదానం చేసేందుకు 9966509364 లేదా 7093204537లకు సంప్రదించి ఈ నేత్రదాన బృహత్కార్యం ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవా సమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## మాజీ ఎంపీ పాల కొండ్రాయుడు మృతి



**పులివెందుల, మే 6 (జనస్వరం) :** రాజంపేట మాజీ ఎంపీ, రాయచోటి మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాల కొండ్రాయుడు మృతి చెందారు. ఈ సందర్భంగా టీడీపీ నేత బిటెక్ టీడీపీ మాట్లాడుతూ పాల కొండరాయుడు మృతి ఆయన కుటుంబంతో పాటు రాయచోటి నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్య కర్తలకు తీరని లోటన్నారు. రాయచోటి ఎమ్మెల్యేగా 4 సార్లు, రాజంపేట ఎంపీగా ఒకసారి గెలిచిన పాలకొండ్రాయుడుకు రాయచోటి ప్రజలు, రాష్ట్ర నాయకులతో విడదీయలేని అనుబంధం ఉంద న్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు.

## ఐక్యరాజ్యసమితిని బలహీన పరుస్తున్న ట్రంప్

**- సుందరయ్య ఆశయ సాధనకు ఉద్యమించాలి**

**- బీజేపీ చేతిలో టీడీపీ, జనసేన, వైసీపీ కీలుబొమ్మలు**

**- సీపీఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్**




**పులివెందుల, మే 6 (జనస్వరం) :** అమెరికా అధ్యక్షులుగా ట్రంప్ ఎన్నికయ్యాక ఐక్యరాజ్యసమితికి తమ వాటా నిధులు ఇవ్వకుండా నిరాకరిస్తూ, నిర్వీర్యం చేస్తున్నాడని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఉమ్మడి కడప జిల్లా బద్వేల్ పట్టణంలో మంగళవారం ఆయన విలేకరుతో మాట్లాడుతూ అంతర్జాతీయ శాంతి పరిరక్షణ విఫలం చేయడానికి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. కొలంబియా, మెక్సికో, బ్రెజిల్, శ్రీలంక, ఉరుగ్వే దేశాలలో అభ్యుదయ శక్తులు ఎన్నికల్లో గెలిచి, అధికారం చేపట్టారని ప్రజారంజకంగా పరిపాలిస్తున్నారని ఆయన గుర్తుచేశారు. పార్లమెంటులో మొదటి ప్రతిపక్ష నాయకుడుగా పనిచేసిన కమ్యూనిస్టు నాయకుడు, సిపిఎం తొలి ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభలను మే 19న దేశవ్యాప్తంగా సీపీఎం ఘనంగా నిర్వహిస్తోందని తెలిపారు. నేడు దేశంలో మోడి కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విచారణ వ్యవస్థలైన ఈడీ, ఐటీ, సీబీఐ సంస్థలను తమ రేసు కుక్కలుగా ప్రతిపక్ష పార్టీలపైన, తిరగబడ్డ మిత్రపక్షాలపైన ఉసిగొల్పి వారిని ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసి, మానసికంగా లొంగ తీసుకుంటున్నారని ఇది అప్రజాస్వామికమైన చర్య అన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై అర్బన్ నక్సలైట్స్ అని ముద్రవేసి తప్పుడు, నిరాధారమైన కేసులుపెట్టి హింసిస్తున్నారన్నారు. ప్రశ్నించే వారే లేకుండా చేసుకుంటున్నారని, ప్రజాస్వామ్య వ్యవస్థలో బలమైన ప్రతిపక్షం ఉండాలని తెలిపారు. బీజేపీ హిందుత్వ మత నియంతృత్వ నియో ఫాసిస్టు పరిపాలన కొనసాగిస్తోందన్నారు. బీజేపీ రాజకీయాలు దేశ సమైక్యత సమగ్రతలకు, ప్రజల ఐక్యతకు ముప్పు తెచ్చిపెట్టే విధంగా ఉన్నాయని, బీజేపీని ప్రజలనుండి వేరుచేయాల్సిన బాధ్యత దేశంలోని ప్రజాస్వామ్య, లౌకిక, కమ్యూనిస్టు కార్యకర్తలపై ఉందన్నారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన, వైసీపీలు బీజేపీ చేతిలో కీలుబొమ్మలుగా మారాయని, కేంద్రంలోని మోడీ నాయకత్వంలో అధికారంలో ఉన్న బీజేపీ, ఎన్డీఏ కూటమి కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలు చేస్తుందని, మేధావి వర్గం రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ సవరణ చట్టం తెచ్చినా ప్రశ్నించడం మానేశారన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ రాజధానికి నిధులు ఇవ్వకపోయినా, పోలవరం జాతీయ ప్రాజెక్టుగా పూర్తిచేయకపోయినా, కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేయకపోయినా, రాష్ట్ర విభజన చట్టంలోని ప్రత్యేక హోదా లేదన్నా పల్లంత మాట కూడా ప్రశ్నించలేని పరిస్థితుల్లో టీడీపీ, జనసేన, వైసీపీలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం బద్వేలు పట్టణ కార్యదర్శి కె.శ్రీనివాసులు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పఠాన్ చాంద్ బాషా, సీపీఎం బద్వేల్ పట్టణ కమిటీ సభ్యులు మోక్షమ్మ, కైరూన్ బి, బాబు, శివ, అనంతమ్మ, శాఖా కార్యదర్శులు బాలమ్మ, మూరా ప్రసాద్, పీసీ కొండయ్య, మస్తాన్ బి, సీపీఎం సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- అధికారులకు ఎంపీ మహేష్ కుమార్ ఆదేశం**

**- ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



**ఏలూరు, మే 6 (జనస్వరం) :** ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలకు అందుబాటులో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి ఎంపీ మహేష్ కుమార్ అర్జీలు స్వీకరించారు. పలువురు వ్యక్తిగత, మరికొందరు సామాజిక సమస్యలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు వినతి పత్రాలు అందజేశారు. ప్రజల నుంచి తనకు వచ్చిన అర్జీల తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపీ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. నిధులతో సంబంధం ఉన్న సమస్యల పరిష్కారానికి అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదన నివేదిక పంపించాలని ఎంపీ మహేష్ కుమార్ అధికారులకు సూచించారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామివారి ఆరాధనోత్సవాలకు పోటెత్తిన భక్తులు



**పులివెందుల, మే 6 (జనస్వరం) :** ఉమ్మడి కడప జిల్లా బ్రహ్మంగారిమఠంలో నిర్వహిస్తున్న కాలజ్ఞాని వీర బ్రహ్మంద్ర స్వామి వారి ఆరాధనోత్సవలకు భక్తులు పోటెత్తారు. సోమవారం నుంచి స్వామి వారి 322వ అరధనోత్సవాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై 10గం.ఉత్సవం రాత్రి 8గం. హరికథ కాలక్షేపం 10 గం గజవాహన ఉత్సవం మఠం పురవీధుల గుండా వైభవంగా  నిర్వహించారు. మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా ప్రత్యేక ఏర్పాట్లను సిద్ధం చేశారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఉత్సవ ఏర్పాట్లలో ప్రత్యేకత చూపిస్తూ విద్యుత్ ద్వీపాలంకరణలతో మఠం శోభాయమానంగా సంతరించుకుంది. దర్శనానికి వెళ్లే భక్తులకు క్యూలైన్ల వద్ద మంచినీరు, మజ్జిగ అందిస్తూ భగవంతుని సేవలో భక్తులు, భక్తుల సేవలో ఉత్సవాల సిబ్బంది నిమగ్నమై ఉన్నారు. మంగళవారం ఉదయం నుండి ప్రత్యేక పూజలు, హరికథ కాలక్షేపం, రాత్రి 10గం. నరనంది ఉత్సవం భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగలా నిర్వహించనున్నారు. బ్రహ్మంగారి ఆరాధన గురుపూజ మహోత్సవాల సందర్భంగా ప్రతిరోజు ప్రత్యేక పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మఠం యాజమాన్యం తెలిపారు. జగద్గురువుల 7వ తరం, 11వ మఠాధిపతి స్వర్గీయ శ్రీ వెంకటేశ్వర స్వామి పెద్ద కుమారుడు నొస్సం వెంకటాద్రి స్వామి సోదరులు ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దూర ప్రాంతాల నుండి రానున్న భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మైదుకూరు రూరల్ సీఐ ఆధ్వర్యంలో యస్ఐ శివ ప్రసాద్ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు చేపట్టారు. ఈ ఆరాధన ఉత్సవాల్లో ప్రమాదాలను నివారించడానికి బ్రహ్మంసాగర్ ప్రాజెక్టు సందర్శించడంతో పాటు స్నానాలు కూడా నిషేధించారు. అలాగే జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి అమ్మవారి మఠంలో మఠాధిపతులు శ్రీ వీర శివకుమార్ స్వాముల ఆధ్వర్యంలో బ్రహ్మంగారి 332 ఆరాధన గురుపూజ మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శ్రీ ఈశ్వరీ దేవి మఠం నందు ప్రత్యేక పూజలతో పాటు అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహించనున్నారు.

## ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకోవాలి

**పులివెందుల మే 6 (జనస్వరం) :** ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయాంచుకోవాలని డాక్టర్ పృధ్వి కుమార్ తెలిపారు. నియోజకవర్గంలోని వేంపల్లి మండలం తాళ్ళపల్లి ప్రాథమిక అరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పృధ్వి కుమార్ రెడ్డి ఆద్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు ఫ్రైడే-డ్రైడే ప్రాముఖ్యత గురించి మలేరియా, డెంగ్యూ వ్యాదుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పృధ్వి కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలకు మలేరియా రక్తపూతల టార్గెట్‌ను ప్రతి ఆరోగ్య కార్యకర్త పూర్తి చేయాలని, ప్రతి బుధువారం, ప్రతి శనివారం రక్తపూతలు ల్యాబ్‌కు ఇవ్వాలన్నారు. గ్రామాలలో ప్రజ



లకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని డాక్టర్ పృధ్వి కుమార్ రెడ్డి అన్నారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ప్రతి శుక్రవారం సచివాలయం పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలని, దోమలు పెరుగుదలకు కారణమైన నీటి నిల్వలను తొలగించాలని తెలిపారు. ప్రజలకు గ్రూప్ మీటింగ్‌లు పెట్టి, దోమ లార్వాను ప్రజలకు చూపించి దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోధ వ్యాది. మెదడు వాపు వ్యాది వస్తాయని ప్రజలకు తెలియజేయాలని సిద్దయ్య అన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్, షఫీ వున్నిస బేగం, సీహెచ్ఓ వెంకట రత్నం, ఎంపీహెచ్ఈఓ బాబా ఫక్రుద్దీన్. సూపర్‌వైజర్‌లు వెంకట లక్ష్మమ్మ, అరుణ దేవి, ల్యాబ్ టెక్నీషియన్ హరి ప్రసాద్ పాల్గొన్నారు.

# 25 సంవత్సరాలుగా కళారాధన కళా సేవలు ప్రశంసనీయం

**మంత్రి ఫరూక్**



**నంద్యాల, మే 6 (జనస్వరం) :** జిల్లాలో ఉన్న కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాలలో 2000 సంవత్సరంలో ప్రారంభించబడి 25 సంవత్సరాలుగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నదని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళారాధన రజతోత్సవ వేడుకలలో భాగంగా సంవత్సరం పొడవునా భారీ రాష్ట్రస్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ రజతోత్సవ కార్యక్రమాల లోగోను రాష్ట్ర మైనార్టీ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఆవిష్కరించారు. కళారాధన అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలలో కళారాధన సాంస్కృతిక సంస్థ నిర్విరామంగా గత 25 సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఇంత సుదీర్ఘకాలం ఇన్ని కార్యక్రమాలను నిర్వహించడం చిన్న విషయం కాదని, ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి, అంకితభావంతో కళాయజ్ఞం కొనసాగించి నంద్యాల కళావైభవాన్ని రాష్ట్ర నలుమూలల, దేశంలో వివిధ ప్రాంతాలలో తీసుకువెళ్లారని అభినందించారు. కళలు, సాంస్కృతిక వారసత్వ సంపదగా భావించే సీఎం చంద్రబాబు, కళారంగం నుంచి ఉన్నత స్థాయికి వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో రాష్ట్రంలో కళలకు తిరిగి పునర్వైభవం మొదలైందన్నారు. మే నెల నుండి వచ్చే సంవత్సరం ఏప్రిల్ దాకా కళారాధన నిర్వహించనున్న వివిధ కళా, సాహితీ, నాటక, నృత్య, సంగీత ఉత్సవాలు విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు. కళారాధనకు తమ సహకారం కొనసాగిస్తామన్నారు. డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణలు మాట్లాడుతూ కళారాధన ప్రతిఏటా మే నెలలో కళాసాధన పేరిట 20 అంశాలలో, 25 మంది శిక్షకులతో, 400 మంది బాలబాలికలకు ఉచిత శిక్షణ శిబిరాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ శిక్షణ పొందిన వారితో ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఏర్పాటు చేసి బాలలలో సాంస్కృతిక కళల పట్ల అభిరుచిని పెంచడానికి కృషి చేస్తున్నామన్నారు. అదే విధంగా ఆగస్టులో మాతృభూమికి కళార్చన పేరిట దాదాపు 75 అంశాలలో 5వేల మంది విద్యార్థులు పాల్గొనే లాగా చేసి వారిలో ఉన్నటువంటి సృజనాత్మక శక్తులను ప్రోత్సహిస్తున్నామన్నారు. నాటక విభాగం ఆధ్వర్యంలో అనేక పద్య నాటకాలు, సామాజిక స్పృహ పెంచడానికి సాంఘిక నాటకాలు, బాలల నాటకాలు రూపొందించి నంది నాటక ఉత్సవాలలో, రాష్ట్రంలోని వివిధ పరిషత్ నాటక పోటీలలో పాల్గొని అనేక నంది బహుమతులు, రాష్ట్రవ్యాప్తంగా వందలాది బహుమతులు నంద్యాలకు తీసుకు వచ్చామన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఖరగ్ పూర్, ఢిల్లీ, బెంగళూరు వంటి పలు నగరాలలో కళారాధన ప్రదర్శనలు నిర్వహించామని, కువైట్ నగరంలో కువైట్ తెలుగు కళా సమితి ఆహ్వానం మేరకు ఒకరోజు మొత్తం కళారాధన నంద్యాల నాటకోత్సవాలు నిర్వహించామన్నారు. యువతలో సృజనాత్మక కళలను ప్రోత్సహించడానికి కళా సృజన పేరిట ప్రతిఏటా యువజన ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, కళా వైభవం పేరిట రాష్ట్రస్థాయి నాటకోత్సవాలు, భారతీయం, మినీ నంది నాటకోత్సవాలు, నంద్యాల ఉత్సవాలు నిర్వహించామన్నారు. నంద్యాలలో రెండు సార్లు రాష్ట్ర ప్రభుత్వ నంది నాటకోత్సవాల నిర్వహణలో, నంద్యాల పురపాలక టౌన్ హాల్ పునర్నిర్మాణంలో క్రియాశీలక పాత్ర వహించామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఫయాజ్, కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, కళా రత్న, కందుకూరి పురస్కార గ్రహీతలు డాక్టర్ గుర్రాల రవికృష్ణ, సుంకర రాజశేఖర్ ప్రసాద్, కళారాధన యువజన విభాగం అధ్యక్షులు పత్తి రంగనాథ్, యువజన విభాగం కార్యదర్శి నాగేంద్ర, రాజా తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



**శేరిలింగంపల్లి, మే 6 (జనస్వరం) :** నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. డివిజన్‌లోగల స్ప్రింగ్ వ్యాలీలో సుమారు రూ.80 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులకు పీఏసీ ఛైర్మెన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ లో దశల వారిగా సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని, రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీవాసులు సహకరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, పద్మారావు, గోపి నగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, మల్లేష్, స్ప్రింగ్ వ్యాలీ ప్రెసిడెంట్ సాయి చౌదరి, వైస్ ప్రెసిడెంట్ మనోజ్, జనరల్ సెక్రటరీ చైతన్య, ట్రెజరర్ నర్సింహా రెడ్డి, జాయింట్ సెక్రటరీ రాజేష్, అడ్వైసరీ వైభవ్, శ్రీనివాస్, లక్ష్మి ప్రసన్న, లక్ష్మి ప్రియా, రమణి, సమీర, స్ప్రింగ్ వ్యాలీ సొసైటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యుడు 'పాకా'ను కలిసిన

**బీజేపీ కాకినాడ పార్లమెంట్ ఇన్చార్జ్ రావూరి సుధ**



**పాలకొల్లు, మే 6 (జనస్వరం) :** నూతన రాజ్యసభ సభ్యునిగా నియమితులు అయిన పాక వెంకట సత్యనారాయణను, బీజేపీ కాకినాడ పార్లమెంట్ ఇంచార్జి రావూరి సుధ, మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసారు. సహచర బీజేపీ సీనియర్ నాయకులతో స్వయంగా ఆయన పాకా స్వగృహానికి వెళ్లి పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో చిరు సత్కారం చేశారు. రావూరి సుధ మాట్లాడుతూ, పాకాను, రాజ్యసభ సభ్యులుగా నియమించడంతో బీజేపీ కార్యకర్తలు, నాయకుల హృదయాల్లో నూతనోత్సాహం నెలకొందన్నారు. నరసాపురం పార్లమెంట్ పరిధిలో ఒకేసారి లోక్‌సభ సభ్యులుగా, కేంద్రమంత్రిగా భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, రాజ్యసభ సభ్యులుగా పాకా వెంకట సత్యనారాయణలకు ఈ జిల్లా నుండి గుర్తించి గౌరవించడం ఆనందంగా ఉందన్నారు. ఈ జిల్లాకు ఇద్దరు మూల స్తంభాలుగా ఉన్న సీనియర్ నాయకులకు పదవులు రావటం ఈ జిల్లా వాసులకు గర్వకారణమని, ఈ జిల్లా వాసులు, తమ అదృష్టంగా భావిస్తున్నారని చెప్పారు. గతంలో ఈ పార్లమెంట్ నుండి రెబెల్ స్టార్ కృష్ణంరాజు, ప్రముఖ ఇండస్ట్రియలిస్ట్ గోకరాజు గంగ రాజు, పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికై, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. పాక, వర్మల కాంబినేషన్‌లో ఈ పార్లమెంట్ ఎంతో అభివృద్ధి చెందుతుందని, ఈ పార్లమెంట్ కమలానికి కేరాఫ్ అడ్రస్‌గా మారుతుందనీ రావూరి సుధ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కాండూరి రవి, కోరాడ సూరిబాబు, పసుపులేటీ రాజేష్ ఖన్నా, పడవల ఉమా శ్రీనివాస్, చేగొండి బాబి తదితరులు పాల్గొన్నారు

# ఏలూరులో ఆంగ్ల ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ



**ఏలూరు, మే 6 (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, కొటక్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, (ముంబై) వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం ఏలూరులోని అతిథి హెూటల్‌లో ప్రారంభమైంది. మే 5 నుండి 7వ తారీఖు వరకు మూడు రోజులు జరిగే ఈ కార్యక్రమానికి జోన్-2లోని ఆంగ్ల ఉపాధ్యాయులు హాజరవుతారు. మూడు సంవత్సరాలు కొనసాగే ఈ ప్రాజెక్ట్‌లో నాయకత్వ లక్షణాలు, ఆంగ్ల భాష సామర్థ్యాలు, బోధనలో సాంకేతికను భాగం చేయడం వంటి అంశాలలో శిక్షణ పొందటంతో పాటుగా నిష్ణాతులైన ఉపాధ్యాయులను రిసోర్స్ పర్సన్స్‌గా ఎంపిక చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న వట్లూరు కళాశాల ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొటక్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నుండి ఫరీజ్, నూతన్, అమిత, ఏలూరు జిల్లా డీసీఓ ఉమా కుమారి, దాసరి మేరీ ఝాన్సీ రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణ జూడిషియరీ 2024లో జూనియర్ సివిల్ జడ్జిగా బి. శ్రీవల్లీ శైలజ ఎంపిక



**హైదరాబాద్, మే 6 (జనస్వరం) :** తెలంగాణ జూడిషియరీ 2024 పరీక్షలో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన బి.శ్రీవల్లీ శైలజ, 24 సంవత్సరాల యువతి, విద్యా రంగంలో ప్రతిభావంతురాలిగా గుర్తించబడింది. ఈ ఘనతను సాధించడంలో ఆమె చేసిన కష్టపడటం, నిరంతర పోరాటం ఎంతో ప్రేరణదాయకం.

**పరిచయం :**
శ్రీవల్లీ శైలజ జనరల్ క్యాటగరీకి చెందినవారు, ఈ రంగంలో ఆమె స్వయంగా చేసిన కఠోరమైన శ్రమతోనే ఈ విజయాన్ని సాధించారు. ఈ విజయానికి ఆమె కుటుంబం కూడా ముఖ్యమైన ప్రేరణ. ఆమె తండ్రి, హైదరాబాద్‌లోని సూపరింటెండెంట్, సీ.జి.ఎస్టీ శాఖలో పనిచేస్తున్నారు. ఆమె తల్లి, సికింద్రాబాద్ లోని దక్షిణ కేంద్రమార్గ రైల్వేలో అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శ్రీవల్లీ శైలజకు ఒక సోదరి కూడా ఉంది, వాల్తే సోదరి నల్సార్ విశ్వవిద్యాలయంలో 3వ సంవత్సరంలో ఐ.పి.ఎం. కోర్సు చదువుతోంది.

**విద్యాబోధన :**
శ్రీవల్లీ శైలజ ప్రాథమిక విద్యను హైదరాబాద్‌లోని కీటస్ హై స్కూల్ (5వ తరగతి వరకు), భాష్యం హై స్కూల్, మల్కాజిగిరి (6వ, 7వ తరగతి), నారాయణ కాన్సెప్ట స్కూల్ (8వ నుండి 10వ తరగతి వరకు) పూర్తి చేశారు. ఆమె లా విద్యకు పరిపూర్ణంగా అంకితం అయింది. తన ఎల్ఎల్‌బీ చదువును 2017-2022 మధ్య ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని పి.జి. కాలేజీలో పూర్తిచేసింది. 2023-24 సంవత్సరంలో ఆమె నల్సార్ విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్ఎం (మాస్టర్ ఆఫ్ లా) కోర్సులో చేరారు.

**పరిశ్రమలు :**
ముఖ్యమైన విషయం ఏమిటంటే, శ్రీవల్లీ శైలజ ఎటువంటి కోచింగ్ లేకుండా, స్వయంగా కష్టపడి, మొదటి ప్రయత్నంలోనే జూనియర్ సివిల్ జడ్జి పరీక్షలో ఎంపిక అయ్యారు. ఈ విజయాన్ని సాధించడానికి ఆమె చేసిన కఠోర శ్రమ మరియు ప్రతిబద్ధత ఎంతో ప్రసిద్ధి చెందాయి.

**అంతిమ అభ్యున్నతి :**
శ్రీవల్లీ శైలజ తన గమ్యాన్ని సాధించడానికి చేసిన కృషి, ఇతరులకు ఆదర్శంగా నిలిచే విధంగా ఉంటుంది. ఆమె విజయంతో ప్రేరణ పొందిన యువతలు మరింత కష్టపడి తమ లక్ష్యాలను చేరుకునేందుకు ప్రేరణ పొందవచ్చు.

# పనిచేయని బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు

**ఇబ్బంది పడుతున్న వినియోగదారులు.**

**చింతపల్లి, మే 6 (జనస్వరం) :** మండలంలోని పలు గ్రామాల్లో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు విరామంగా మిగిలిపోయాయి. మండల కేంద్రంతోపాటు కొమ్మంగి, కృష్ణాపురం, తదితర గ్రామాల్లో ఉన్న టవర్లు నాలుగేళ్ల క్రితం ఏర్పాటు చేసినప్పటికీ, మొదటి రోజు తరువాతే సేవలు నిలిచినట్లు స్థానికులు వాపోతున్నారు. విద్యుత్ సరఫరా లోపం కారణంగా టవర్లు పనిచేయకపోవడం, సాంకేతిక లోపాల వల్ల నిర్వహణ లోపించడం వంటి సమస్యలతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బిఎస్ఎన్ఎల్ సేవలతో పాటు జియో సేవలు ఉన్నప్పటికీ బీఎస్ఎన్ఎల్ మీదే ఆధారపడుతున్న నెలనెల రీఛార్జిలు చేసుకుంటున్న బిఎస్ఎన్ఎల్ సేవలు అంతంత మాత్రంగా ఉండడంతో ప్రజలకు ఈ సమస్య మరింత బాధాకరంగా మారింది. స్థానికులు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి టవర్లను యథాస్థితికి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ప్రత్యామ్నాయ మార్గాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందంటున్నారు. బీఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి తరచుగా అంతరాయం ఏర్పడుతున్న బీఎస్ఎన్ఎల్ సేవలను వినియోగంలోకి తీసుకు రావాలని చింతపల్లి మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జాను వెంటనే ఆపాలి

**ప్రజా సంఘాలు**



**బొంరాస్‌పేట, మే 6 (జనస్వరం) :** మండల పరిధిలోని సాలిండాపూర్ రెవిన్యూ పరిధిలో కొంత మంది భూకబ్జాదారులు ప్రభుత్వ భూమి కబ్జా చేసి చదును చేసే ప్రయత్నాన్ని వెంటనే ఆపాలని కోరుతూ మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ పద్మావతికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, రమేష్, మొగులప్ప, శ్రీను, లక్ష్మణ్, చందు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి

**ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి**



**పులివెందుల, మే 6 (జనస్వరం) :** రాయలసీమ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం గండి ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసి భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించాలని ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి అన్నారు ఈ మేరకు గండి దేవస్థానాన్ని మంగళవారం స్థానిక బీజేపీ నాయకులతో కలసి పరిశీలించారు. దేవస్థానం ఏసీ వెంకటసుబ్బయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లోనే ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ గండి వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం అని అన్నారు. గత ప్రభుత్వం రూ.26 కోట్లతో ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు పూర్తి కాలేదన్నారు. గత ప్రభుత్వం ఆలయాల పట్ల వాటి ఆస్తుల పట్ల ఉన్న చిన్నచూపే ఇందుకు ఉదాహరణ అని అన్నారు. కాణిపాకం, యాదగిరిగుట్ట వంటి ఆలయాలు త్వరగా పూర్తిచేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారని, అలాంటిది ఈ ప్రాంత వాసి ముఖ్యమంత్రిగా ఉండి కూడా ఆలయం ప్రారంభానికి నోచుకోకపోవడం దారుణమన్నారు. సాక్షాత్తు శ్రీరామచంద్రుల వారి బాణం ముల్కితో రూపు దిద్దుకున్న ఆంజనేయ స్వామి మూలవర్లను దర్శించుకోవడానికి ఇంకా ఎన్ని ఏళ్ళు పడుతుందో దేవస్థాన అధికారులు చెప్పాలన్నారు. నాలుగు సంవత్సరాల నుండి స్వామివారిని బాలాలయంలో దర్శించుకొని భక్తులు వెను తిరుగుతున్నారన్నారు. ఏటా 5 కోట్ల ఆదాయం ఉన్న అతిపెద్ద దేవాలయం గండి క్షేత్రమని ఇంత ఆదాయం ఉన్న ఇంతవరకు ఎందుకు పూర్తి చేయలేదని అధికారులను ప్రశ్నించారు. శ్రావణమాసంలోపు ఆలయ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. గత ప్రభుత్వానికి ఆలయాలపై వచ్చే ఆదాయంపై ఉన్న శ్రద్ధ ఆలయాలకు వచ్చేటువంటి భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు.

# బాలికల హాస్టల్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలి

**- మంత్రి కొలుసు పార్థసారధి**

**- గోపన్నపాలెం ఎస్ఎస్ఆర్ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల పరిశీలన**





**దెందులూరు, మే 6 (జనస్వరం) :** మండలంలోని గోపన్నపాలెంలోని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలను రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, కలెక్టర్ కె.వెట్రిసెల్వి మంగళవారం పరిశీలిం చారు. కళాశాలకు విచ్చేసిన వారికి ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నతానియేలు, మండల టీడీపీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్, కళాశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధికి సంబంధించి అధికారులు ప్రజాప్రతినిధులు చర్చించారు. రాష్ట్రంలోనే ఏకైక వ్యాయామ విద్య కళాశాల గోపన్నపాలెంలో ఉందని దీని అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. ప్రిన్సిపల్ నతానియేలు కళాశాలలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితిని మంత్రి, ఎమ్మెల్యేలు, ఎంపీ, అధికారులకు వివరించారు. ఫీజులు తక్కువగా ఉండటం వల్ల రాష్ట్రం నలుమూలల నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఈ కళాశాలలో చేరతారన్నారు. వీరికి ప్రత్యేకంగా హాస్టల్ సౌకర్యం కల్పించాలని కోరారు. గతంలో కారుకోట డిగ్రీ కళాశాలకు ఇదే విధంగా సౌకర్యం కల్పించడం వల్ల ఎక్కువ మందికి ప్రయోజనం కలిగిందని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించి మంత్రి కొలుసు పార్థసారథి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రితో చరవాణిలో మాట్లాడారు. అనంతరం బాలికల వసతి గృహాన్ని పరిశీలించారు. వసతి గృహంలో నెలకొన్న సమస్యలను బాలికలు మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ బాలికల వసతి గృహానికి సంబంధించి కోటి రూపాయలు నిధులు ఎంపీ నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. టాయిలెట్స్, తాగునీరు ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, తహశీల్దార్ బి. సుమతి, ఎంపీడీఓ శ్రీదేవి, దెందులూరు ఏఎంసీ చైర్మన్ గారపాటి రామ సీత, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ సీహెచ్.మహేష్, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లావేటి శ్రీనివాసరావు, బీజేపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, డీఎస్‌డీఓ శ్రీనివాసరావు, కూటమి నాయకులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బల్కంపేట్ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో ఎమ్మెల్యే తలసాని దంపతులు ప్రత్యేక పూజలు



**హైదరాబాద్, మే 6 (జనస్వరం) :** సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, తలసాని సువర్ణ వివాహ వార్షికోత్సవం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి బల్కంపేట్ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానాన్ని దర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. వేద పండితులు వేద మంత్రోచ్ఛారణలతో తలసాని దంపతులకు ఆశీర్వాదం పలికారు. ఆలయ ఈవో బి.కృష్ణ, చైర్మన్ కె.సాయిబాబా గౌడ్, ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ శ్రీమతి శేషకుమారి, డివిజన్ అధ్యక్షుడు ఎం.హనుమంతరావు, సీనియర్ నాయకులు అశోక్ యాదవ్, కూతురు నరసింహ, దాడి ప్రవీణ్ రెడ్డి, వనం శ్రీనివాస్, కట్టబలరాం, గౌతమ్ రెడ్డి, గౌలికర్ ప్రదీప్, మల్లన్న గౌడ్, జితేందర్ శుక్ల, గుడిగే శ్రీనివాస్ యాదవ్, వినోద్ కుమార్ బ్రదర్స్, శ్రీలక్ష్మి, నాగలక్ష్మి, శానం అరుణ తదితరులు పాల్గొన్నారు. దంపతులు అమ్మవారి ఆశీస్సులతో జీవన యాత్రను మరింత మేళవించుకోవాలని భక్తులు ఆకాంక్షించారు.

# వేసవి వినోదం.. విజ్ఞానం





**దెందులూరు, మే 6 (జనస్వరం) :** వినోదం విజ్ఞానాన్ని పెంపొందించేలా వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామని పోతునూరు గ్రంథపాలకులు గురిందపల్లి రాంబాబు అన్నారు. పోతునూరు శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరము 8వ రోజు వివిధ స్కూల్ నుంచి 15 మంది విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చారు. వారికి మొదటిగా నీతి కథలు చెప్పించారు. తదుపరి చదరంగం, క్యారం బోర్డ్స్, కోకో ఆటలు గ్రంథపాలకులు గురిందపల్లి రాంబాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు నేర్పించారు. అనంతరం వారికి స్నాక్స్ అందించారు.

# కళారాధన ఉచిత లలిత కళల శిక్షణా శిబిరం ప్రారంభం

### 20 అంశాలలో, 25 మంది శిక్షకులతో ఉచిత శిక్షణ శిబిరం ఏర్పాటు



**నంద్యాల, మే 6 (జనస్వరం) :** కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత లలిత కళల,క్రీడల వేసవి శిక్షణా శిబిరాన్ని స్థానిక కేఎన్ఎం పురపాలక పాఠశాల ఆవరణలో మంగళవారం ప్రముఖ న్యాయవాది, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, కార్య నిర్వాహక కార్యదర్శి ఎస్ఆర్ఎస్ ప్రసాద్, క్యాంప్ కోఆర్డినేటర్ పత్తి రంగనాథ్ నిర్వహణలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పురపాలక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసదుల్లా పాల్గొన్నారు. కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం మే 1వ తేదీ నుండి మే 31 వరకు "కళా సాధన- 2025" వేసవి శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఈరోజు లాంఛనంగా ప్రారంభించామన్నారు. వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ కళలు, క్రీడలు బాలల మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు మెరుగవుతాయన్నారు. క్రమ శిక్షణ, ఏకాగ్రత మెరుగవుతాయన్నారు. కళారాధన 25 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఇంత చక్కటి కార్యక్రమం ఒక కళాయజ్ఞంగా వారు నిర్వహించడం అభినందనీయమన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దేశంలో ఇన్ని అంశాలలో, ఇంత మంది శిక్షకులతో, దాదాపు 400 మంది బాలబాలికలకు 25 సంవత్సరాలుగా ఉచితంగా నిర్వహిస్తున్న ఏకైక సంస్థ కళారాధన అన్నారు. ఈ శిక్షణ శిబిరంలో శాస్త్రీయ నృత్యం, ఆధునిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం, వాద్యసంగీతంలో గిటార్, కీబోర్డ్, మిమిక్రీ, వెంట్రిలాక్విజం, చిత్రలేఖనం, చక్కటి చేతిరాత, హస్తకళలు, సోప్ కార్వింగ్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు, చదరంగం, కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో 30 మంది కోచ్‌లతో శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. మే 31వ తేదీ టౌన్ హాల్‌లో జరిగే ముగింపు ఉత్సవంలో శిక్షణ పొందిన బాలబాలికల చేత ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శిబిరంలో పాల్గొన్న అందరికీ ప్రశంసా పత్రం అందజేస్తామన్నారు. శిబిరంలో శిక్షణ పొందడానికి, ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఇవ్వడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరంలేదని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు అసదుల్లా మాట్లాడుతూ బాలలకు వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశం అన్నారు. ఈ సమావేశంలో కార్య నిర్వాహక కార్యదర్శి ఎస్ఆర్ఎస్ ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, యువజన విభాగం అధ్యక్షుడు, శిక్షణ శిబిరం సమన్వయకర్త రంగనాథ్, కోచ్‌లు గణేష్, కళ్యాణి, లలితా సరస్వతి, సుహాసిని, ప్రజ్వల, మానస, రజాక్, బాలస్వామి, శివకుమార్, సుదర్శనం, బాలకృష్ణ, నాగేంద్ర, రాజేంద్ర, సతీష్, మధు, సీతారాం, వెంకటరాజు, రాజ్ కుమార్, తరుణ్, నిలయ్, సాయి, సత్యనారాయణ, క్యాంప్ కోఆర్డినేటర్ మజీద్, శిక్షణ పొందుతున్న 350 మంది బాలబాలికలు, యువత, బాలల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# కుటిల రాజకీయాలకు విజయవాడను వేదికగా చేయొద్దు

### ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్



**విజయవాడ, మే 6 (జనస్వరం) :** "రాష్ట్ర ప్రయోజనాలు ప్రజా శ్రేయస్సు" మీదే పోరాటం జరగాలి. అసలైన నిందితుడిని పట్టుకోవాలి గానీ, పాత్రధారులపై వారి పూర్వ సంబంధాలపై మాట్లాడుతూ, మన రాష్ట్ర పరిపాలనా బాధ్యతను మళ్లీ జగన్ కాలానికి లాగటం ఘోరమైన విషయమని మాజీ ఎంపీ కేశినేని నానిని ఉద్దేశించి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్ అన్నారు. దయ చేసి కేవలం ప్రజల సంక్షేమంపై దృష్టి పెడితేనే సమాజంలో మీకు సరైన గౌరవం లభిస్తుందని సూచించారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో జరిగిన మద్యం భారీ కుంభకోణంపై అరెస్ట్ అయిన నిందితులందరూ మాజీ సీఎం జగన్ రెడ్డి పేరు చెప్తున్నారని మీడియాలో వార్తలు వస్తున్నాయన్నారు. మద్యం కుంభకోణంలో వైఎస్ జగన్‌ని డైవర్ట్ చేసేందుకు, ఇటువంటి డైవర్ట్ రాజకీయాలు చేయడం తగదన్నారు.జగన్ రెడ్డిపై ఉన్న కేసులు క్లియర్ చేసుకొని ప్రజల్లోకి వచ్చి, ప్రశ్నించడని హితవు పలికారు. వ్యక్తిగత ప్రతిష్టలను దిగజార్చుకుంటూ నగరానికి ఉన్న బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బతీయ వద్దన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయకుండా రాజకీయాలలో వ్యక్తిగత ఇమేజ్‌లను దెబ్బ తీసుకుంటూ కుటిల రాజకీయాలు చేయవద్దని నాయకులకు సూచించారు.

# దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా అమరావతి

### మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి



**మంగళగిరి, మే 6 (జనస్వరం) :** దేశంలోనే అత్యుత్తమ రాజధాని అమరావతి కాబోతోందని మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, అమరావతి పునర్నిర్మాణ ప్రారంభోత్సవం ఎంతో వైభవంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. అమరావతిని ప్రపంచ స్థాయిలో ప్రతిష్ఠతమయ్యే రాజధానిగా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని, ఈ యత్నంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల పాత్ర కూడా అమోఘమని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పునర్నిర్మాణానికి మద్దతుగా 74 పనులకు శంఖుస్థాపన చేసిన ఘటనను ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఇంద్రలోకం రాజధాని అమరావతి అయితే, ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి రాజధాని అవుతుంది," అని ఉండవల్లి శ్రీదేవి హర్షం వ్యక్తం చేశారు. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతమని తెలిపారు. అమరావతి పునర్నిర్మాణం ప్రారంభమైన వెంటనే వైసీపీ నేత జగన్ గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయని విమర్శించారు. వైసీపీ పాలనలో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, ఇప్పుడు ప్రజలు స్వేచ్ఛను అనుభవిస్తున్నారన్నారు. జగన్ తన హయాంలో అమరావతిని నిర్లక్ష్యంతో ధ్వంసం చేశారని, దళిత రాజధాని అయిన అమరావతిని కుళ్లబొడిచారని మండిపడ్డారు. అమరావతిని అర్ధరాత్రి కూతలుగా ముంచబోయిన వైసీపీ నాయకత్వం ప్రజల నిబద్ధతను అడ్డుకోలేకపోయిందని, ఇప్పుడు ప్రజల ఆశయాలకు అనుగుణంగా అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతోందని చెప్పారు. నేడు అమరావతిలో జి ప్లస్ 18 టవర్లతో 1200 అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి రూ.856 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవనాలు, హ్యాపీనెస్ భవనాల పునర్నిర్మాణం, అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు భవనాల నిర్మాణం వేగంగా జరుగుతోందని చెప్పారు. సీఎం చంద్రబాబు తన జీవితాన్ని ఈ రాజధాని నిర్మాణానికి అంకితమిచ్చారని, ఆయన కృషి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రత్యేకించి మహిళా రైతుల పాత్రను గుర్తిస్తూ, అమరావతి నిర్మాణం కోసం సమాజం మొత్తంగా కలిసికట్టుగా ముందుకు సాగాలని ఉండవల్లి శ్రీదేవి కోరారు.

# రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణకు సత్కారం




**కైకలూరు, మే 6 (జనస్వరం) :** ఇటీవల నూతనంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ మంగళవారం కైకలూరు విచ్చేసిన సందర్భంగా కైకలూరు నియోజకవర్గ గౌడ సంక్షేమ సంఘం చిరు సత్కారం చేసింది. ముందుగా రాజ్యసభ సభ్యునికి పూలమాలలు వేసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పరసా ఏడుకొండలు,కైకలూరు నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షులు పోలగాని నాగరాజు, , బొల్లా శ్యామల రాజు గౌడ్, మోదుగుమూడి లక్ష్మణరావు, కట్టా వీర రాఘవులు, దాసరి శ్రీనివాసరావు, నితిన్ సామ్రాట్, వీరమల్లు సత్యనారాయణ, కేదార్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

### యాక్సెస్ రెన్యువబుల్ ఎనర్జీ ఒప్పందాలపై

# పకోడి ఛానెల్ అబద్ధాల ప్రచారం

### స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్




**మంగళగిరి, మే 6 (జనస్వరం) :** యాక్సెస్ రెన్యువబుల్ ఎనర్జీ ఒప్పందాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ పకోడి ఛానెల్‌లు, కరపత్రాలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ తీవ్రంగా విమర్శించారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ హయాంలో 2022 నవంబర్ 24న యాక్సెస్ రెన్యువబుల్ ఎనర్జీతో యూనిట్‌కు రూ.5.12 పైసల చొప్పున ఒప్పందం చేసుకున్నారని, ఇప్పుడేమో కూటమి ప్రభుత్వం అదే సంస్థతో యూనిట్‌కు రూ.4.60 పైసలకే ఒప్పందం చేసుకుని ప్రజాధనాన్ని ఆదా చేసిందని ఆయన వివరించారు. ఈ చర్యల వల్ల రాష్ట్ర ఖజానాకు రూ.2,719 కోట్ల ఆదా సాధ్యమైందన్నారు. రాష్ట్ర ప్రజలపై భారం పడకుండా ఖర్చు తగ్గించడం జగన్ రెడ్డి కంటే నేరమా? అని పట్టాభి ప్రశ్నించారు.

**వైసీపీ అవినీతిపై పటాసులా పేలిన పట్టాభి రామ్ :**

వైసీపీ నేతలు నాటకాలు ఆడుతున్నారని, తమ కుంభకోణాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రజలను మభ్యపెడుతున్నారని పట్టాభి విమర్శించారు. గతంలో జగన్ ప్రభుత్వం పవర్ పర్చేజ్ ఒప్పందాలను రద్దు చేస్తూ జారీ చేసిన జీవో 35 వల్ల రాష్ట్ర పరువు దెబ్బతిందని, తర్వాత కేంద్రం ఒత్తిడితో జీవోను సవరించాల్సి వచ్చిందని గుర్తు చేశారు. న్యాయస్థానాల్లో కూడా జగన్ రెడ్డి ప్రభుత్వం తమ తప్పిదాలను అంగీకరించిందని స్పష్టం చేశారు.

**ప్రస్తుత ఒప్పందాలపై వాస్తవాలు వెల్లడి :**

హైకోర్టు తీర్పు అనంతరం వైసీపీ ప్రభుత్వం యాక్సెస్ రెన్యువబుల్ ఎనర్జీతో యూనిట్‌కు రూ.5.12 పైసల రేటుతో ఒప్పందం చేసుకుందని పట్టాభి వివరించారు. అయితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అదే కంపెనీతో యూనిట్‌కు రూ.4.60 పైసలకు ఒప్పందం చేసుకుని ప్రజలకు మేలుచేసిందని చెప్పారు. వాస్తవాలను దాచిపెట్టి పచ్చి అబద్ధాలను పాకిస్తున్నారు అంటూ వైసీపీ మీడియా తీరుపై మండిపడ్డారు.

**"జగన్ రెడ్డి పాలన మాఫియా పాలన" :**

వైసీపీ నేతలు లిక్కర్ స్కామ్ వంటి అనేక అవినీతికుంభకోణాల్లో కూరుకుపోయారని, దర్యాప్తు సంస్థల విచారణలతో ఉక్కిరిబిక్కిరవుతున్నారని అన్నారు. జగన్ రెడ్డి తన పిత బుణానికి దిగజారారని, త్వరలో ఆయన పరిస్థితి కూడా గత జైల్ మేట్స్ లాగే అవుతుందని శాపనార్థం చెప్పారు.

**ప్రజలు వాస్తవాలను గ్రహించాలి :**

"2022-23 ఈవినింగ్ పీక్ అవర్స్‌లో వైసీపీ ప్రభుత్వం యూనిట్‌కు రూ.11.78 చెల్లించి విద్యుత్ కొనుగోలు చేసింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం యూనిట్‌కు రూ.4.60 పైసలకే ఒప్పందం చేసుకుంది. అసలు దోపిడి ఎవరిది ప్రజలు గుర్తించాలి" అని పట్టాభిరామ్ పేర్కొన్నారు. "చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ రాష్ట్ర హితం కోసం పరిపాలన చేశారు" అని గుర్తు చేస్తూ, వైసీపీ ప్రభుత్వం దోపిడి పాలనకు ప్రతీకగా మారిందని దుయ్యబట్టారు.

# జెర్రెలలో వైసీపీకి గట్టి షాక్

### పంచాయతీ సర్పంచ్ నాగరాజు సహా 100 కుటుంబాలు టీడీపీలో చేరిక



**చింతపల్లి/జీకే వీధి, మే 6 (జనస్వరం) :** వైసీపీకి పట్టున్న జెర్రెల పంచాయతీలో కార్యకర్తలే బలం. వైసీపీ విధానాలు నచ్చక కార్యకర్తలు వైసీపీపై అసహనానికి గురవుతున్నారు. టీడీపీ నాయకుడు పూజారి నారాయణమూర్తి ఆధ్వర్యంలో పర్యటక శాఖ డైరెక్టర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిల్లు రమేష్ నాయుడు సమక్షంలో సర్పంచ్ విరోజు నాగరాజు, గాలికొండ మాజీ ఎంపీటీసీ సభ్యుడు సురకత్తి సంజీవరావు, జర్రెల మాజీ ఎంపీటీసీ సభ్యుడు రీమల గోపాలరావు సహా వంద కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీలో చేరిన నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం హయంలో మన్య ప్రాంతం అభివృద్ధికి దూరంగా ఉండడాన్ని గుర్తించామని, కూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారు ఏడాది కాలంలోనే అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండి అవసరాలు తీరుస్తుందని వారన్నారు. అనంతరం పర్యటక డైరెక్టర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనతో రాష్ట్రం అట్టడుగులో ఉందని, కూటమి ప్రభుత్వంతోనే మన్య ప్రాంతం అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు, టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్ర బలరాం, మాజీ మండల అధ్యక్షుడు ముక్కల మహేష్, కొయ్యూరు మండల అధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ, రామ్మూర్తి, సన్యాసిరావు, బాలయ్య, శ్రీను, తెల్లన్నదొర, మాజీ ఎంపీటీసీ సభ్యులు దేవుడు బాబు, లక్ష్మణరావు, సత్యనారాయణ, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మారిన రహదారుల రూపురేఖలు

### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి



**ఏలూరు, మే 6 (జనస్వరం) :** రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రహదారుల రూపురేఖలు మారాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. స్థానిక శాంతినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జిల్లాస్థాయి అధికారులతో ఎంపీ మహేష్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఇంకా అభివృద్ధి చేయాల్సిన రహదారులకు అవసరమైన నిధుల మంజూరు నిమిత్తం అంచనాల రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనల నివేదిక సమర్పించాలని ఎంపీ మహేష్ కుమార్ అధికారులకు సూచించారు. రహదారుల అభివృద్ధి పనులను వేగవంతం చేయడంలో సమర్థవంతంగా ఆర్ అండ్ బి శాఖ అధికారులు పనిచేశారని ఎంపీ మహేష్ కుమార్ అభినందించారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు అధికారులు సహకరించాలని ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని ఎంపీ మహేష్ కుమార్ సీడాప్ అధికారులకు సూచించారు. అధికారులు సమర్థవంతంగా పనిచేస్తేనే తనతో పాటు ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఎంపీ తెలిపారు. జిల్లాలోని కొన్ని శాఖల అధికారులు తమ పద్ధతి మార్చుకోవడం లేదని, విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యంగా పనిచేస్తే చర్యలు తీసుకుంటామని ఎంపీ మహేష్ కుమార్ హెచ్చరించారు. అధికారులతో సమీక్ష సమావేశం అనంతరం ఎంపీ మహేష్ కుమార్ ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొయ్యలగూడెం తహసిల్దార్ సక్రమంగా పనిచేయడం లేదని, పని నిమిత్తం వెళ్తే డబ్బులు డిమాండ్ చేస్తున్నారని పలు రైతులు ఎంపీ మహేష్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. సదరు తహసిల్దార్ సక్రమంగా పనిచేయకపోతే ఇంటికి వెళ్లాల్సి వస్తుందని ఎంపీ మహేష్ కుమార్ హెచ్చరించారు. సమీక్ష సమావేశానికి ఆర్ అండ్ బి డిప్యూటీ ఈఈలు ఎం.గోవింద మోహన్, సిహెచ్. విజయ్ శేఖర్, ఈఈ వై.వి కిషోర్ బాబుజి, ఎస్.ఈ పి. భరత రత్నం, పంచాయతీరాజ్ ఎస్.ఈ ఎంవి రమణమూర్తి,, నీటి యజమాన్య సంస్థ జిల్లా పిడి కే.వెంకట సుబ్బారావు, భూగర్భ జలశాఖ ఇన్చార్జి డిడి సిహెచ్.వెంకటరావు, సీడాప్ జేడీఎం కె. పార్థసారథి, ఏపీఎస్ఎస్డిసి డీఎస్డీవో ఎన్.జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతుల స్వీకరణలో జనసంబంధిత సమస్యలకు స్పందించిన నేతలు



**మంగళగిరి, మే 6 (జనస్వరం) :** టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను వ్యక్తపరిచారు. తమ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ బీటీ నాయుడు, బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ రాజశేఖర్ బాబు, అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ స్వామినాయుడు నడుం బిగించి మద్దతు అందించారు.

**వివిధ సమస్యలపై ప్రజల వినతులు :**

- బాపట్ల జిల్లా కావూరు గ్రామానికి చెందిన కోడూరి నాగమారుతి, తన భూమిపై అక్రమంగా అధికారులు 'డిస్ప్యూట్' పెట్టారంటూ ఆ బాధ తొలగించాలంటూ విజ్ఞప్తి చేశారు.
- కర్నూలు జిల్లా కల్లూరు గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాన్, నకిలీ డాక్యుమెంట్స్ ద్వారా భూమి ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని కోరారు.
- కోనసీమ జిల్లా ఠాణేలంక బాడవ గ్రామానికి చెందిన దంగేటి సత్యనారాయణ, తన కుమారుడు సర్వేయర్ మణికంఠ అదృశ్యమైన ఘటనను పోలీసులు విచారించాలని విజ్ఞప్తి చేశారు.
- తెనాలి మండలం తెల్లప్రోలు గ్రామానికి చెందిన షేక్ హత్తరు దునిషా, ఇంటి తాకట్టు విషయంలో న్యాయం చేయాలని కోరారు.
- కాకినాడ జిల్లా కాత్రావులపల్లి గ్రామానికి చెందిన తుమ్మా వీరాజమ్మ, భూమి కబ్జా కేసులో విచారణ జరిపి న్యాయం చేయాలని అభ్యర్థించారు.
- తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్ల యూనియన్ సభ్యులు, తమ సమస్యలు పరిష్కరించి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు.
- కాకినాడ రూరల్ మండలం పెద్దిరెడ్డి సుభాష్, కోర్టు ఆదేశాల ప్రకారం భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించాలని కోరారు.

**నేతల స్పందన :**

ఈ సందర్భంగా నేతలు ప్రజల విన్నపాలను జాగ్రత్తగా పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని హామీ ఇచ్చారు. ప్రజల న్యాయమైన ఆందోళనలను పరిష్కరించడమే తమ ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్సీ బీటీ నాయుడు పేర్కొన్నారు.

# కడపలో మహానాడు భూమిపూజ వాయిదా

**మంగళగిరి, మే 6 (జనస్వరం) :** టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు మృతి చెందిన నేపథ్యంలో కడపలో బుధవారం జరగాల్సిన మహానాడు ఏర్పాట్లకు సంబంధించి భూమిపూజను వాయిదా వేశారు. పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి, మాజీ శాసనమండలి సభ్యులు పర్చూరి అశోక్ బాబు సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. భూమి పూజకు సంబంధించి తదుపరి తేదీని త్వరలోనే ప్రకటించనున్నట్లు తెలిపారు. పార్టీ సీనియర్ నేత మృతిపట్ల తెలుగుదేశం పార్టీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మహానాడు ఏర్పాట్లలో భాగంగా నిర్దేశించిన కార్యక్రమాలన్నీ కొత్త తేదీల ప్రకారం పునఃసంఘటించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# పవన్ కళ్యాణ్‌పై దుష్ప్రచారాన్ని మానుకోవాలి

### వైసీపీ నేతలకు రెడ్డి అప్పలనాయుడు హెచ్చరిక




**ఏలూరు, మే 6 (జనస్వరం) :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై వైసీపీ నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తక్షణం మానుకోవాలని ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్, జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు హెచ్చరించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్ కళ్యాణ్ ఇటీవల జమ్ము కాశ్మీర్‌లో ఉగ్రదాడుల నేపథ్యంలో చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి, ముస్లిం సమాజంపై ఆయన విమర్శలు చేశారని వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. "పాకిస్తాన్ ప్రేరేపిత ముస్లిం ఉగ్రవాదులు వేరే వారు, భారత దేశంలోని ముస్లిం సమాజం వేరే వర్గం. ఈ విషయాన్ని ప్రతి భారతీయుడు అర్థం చేసుకున్నాడు," అని అప్పలనాయుడు తెలిపారు. 2018లో కాకినాడలో మైనారిటీ వర్గాలతో జరిగిన సమావేశంలో పవన్ కళ్యాణ్ మైనార్టీల గుర్తింపును రక్షించేందుకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. "భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మైనారిటీల సహకారాన్ని గుర్తించి, వారికి గౌరవం కల్పించాలని మా నాయకుడు కోరారు. ఆయన ఎప్పుడూ పరమతాలను అవమానించడంలేదు," అని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ నేతలు కొనసాగించే తప్పుడు ప్రచారాలకు ప్రజలు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని, దుష్ప్రచారానికి మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని రెడ్డి అప్పలనాయుడు హెచ్చరించారు.

# టీడీపీలో ఏ హెూదా కావాలన్నా కేఎస్ఎస్ అవసరం

**కుటుంబ సాధికార సారధుల కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథి**



**కైకలూరు మే 6 (జనస్వరం) :** టీడీపీలో ఏ స్థాయిలో పదవులు పొందాలన్నా, అదేవిధంగా నామినేటెడ్ పదవులు పొందాలన్నా కచ్చితంగా కుటుంబ సాధికారిక సారథిగా నమోదై ఉండాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి తెలిపారు. మంగళవారం పట్టణంలోని సీతారామ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అధ్యక్షతన టీడీపీ కుటుంబ సాధికార సారధి కార్యక్రమం నిర్వహి ంచగా మంత్రి పార్థసారథి, ఏలూరు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ కుటుంబ సాధి కార సారదుల నియామకంపై పార్టీ రాష్ట్ర నాయకత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చి అమలు చేస్తోందని, కుటుంబ సాధికార సారధు లు చాలా కీలకమని చెప్పారు. ప్రతి 60 ఓట్ల రేంజ్‌కు ఇద్దరు కుటుంబ సాధికార సారధులు ఉండాలని చెప్పారు. స్టేట్ కమిటీ, పార్లమెంట్ కమిటీ, నియోజకవర్గ కమిటీ, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ ఉండాలన్నా కచ్చితంగా కుటుంబ సాధికార సార దులుగా తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. ప్రతి 30 ఓట్లకు కుటుంబ సాధికార సారదులు పూర్తి బాధ్యత తీసుకోవాల్సి ఉంటు ందన్నారు. కుటుంబ సాధికార సారధులుగ నియమించబడే వారి కి తప్పనిసరిగా మెంబర్‌షిప్ ఉండాలని, వారికి కేటాయించిన ఓటర్లకు కుటుంబ సాధికార సారదులు నిరంతరం అందుబాటు లో ఉండాలని పేర్కొన్నారు. ప్రతి 60 ఓట్ల రేంజ్‌కు ఒక పురు షుడు, ఒక మహిళ కుటుంబ సాధికార సారధులుగా ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుం టున్నానని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షం కానీ ప్రతిపక్షం చేసే విమర్శలను పార్టీ నేతలు తిప్పి కొట్టాలన్నారు. అనంతరం గత ప్రభుత్వ వైఫల్యాలను, ప్రస్తుత కూటమి ప్రభుత్వ అభివృద్ధిని వివరి ంచారు. ముందుగా ఇటీవల మృతి చెందిన టీడీపీ నాయకులు తేరా రమేష్‌కు పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సమా వేశంలో పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విట్టల్ రావు, మం డల పార్టీ అధ్యక్షులు పెనుమత్స త్రినాధ రాజు, భలే యేసు రాజు, మాల్యాద్రి, కొడాలి వినోద్, బూరుబోయిన శ్రీనివాసరావు, పోలవ రపు లక్ష్మీరాణి, బొమ్మన బోయిన విజయలక్ష్మి, జానీ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ప్రగతికి గ్రంథాలయాలు తప్పనిసరి

**గ్రంథపాలకులు దుగ్గిపోగు జాన్ బాబు**



పెదపాడు, మే 6 (జనస్వరం) : గ్రంథాలయాలు విద్యార్థుల విజయంలో ప్రాముఖ్యమైన ప్రభావాన్ని చూపుతాయని గ్రంథపాలకులు దుగ్గిపోగు జాన్ బాబు అన్నారు. పెదపాడు శాఖా గ్రంథాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు ఇవటూరి దుర్గామణి మేఖాల రచించిన ప్రపంచ ప్రసిద్ధ తత్వవేత్తలు అనే పుస్తకంలోని అరిస్టాటిల్, ప్లాట్ ,సోక్రటీస్, కారల్ మార్క్స్ గురించి చదివించడం పుస్తక సమీక్ష చేయించారు. అనంతరం రిసోర్స్ పర్సన్ స్థానిక సెంట్ అగస్టిన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయుడు కే.మోహన్ మ్యాథమెటిక్స్‌లోని సులభమైన సూత్రాలు కొన్ని టిప్స్ అర్థమయ్యే రీతిగా తెలియపరిచారు. విద్యార్థులతో కొన్ని లెక్కలు చేయించారు. తదుపరి విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్‌లో భాగంగా కంప్యూటర్లో బొమ్మలు వేయుట నేర్పించారు. ఈ కార్యక్రమంలో 33 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు స్నాక్స్ పంచిపెట్టారు.

# ఎస్టీ కార్పొరేషన్ రుణాలకు మోక్షం ఎప్పుడు?

**బంజారా సేవరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**



**నంద్యాల, మే 6 (జనస్వరం) :** రాష్ట్రంలోనూ జిల్లాలలోనూ బీసీ ఎస్సీ రుణాలు మంజూరుకు ప్రణాళికలు రూపొందించారు. కానీ ఎస్టీ లబ్ధి దారులకు రుణాల మంజూరు ఎప్పుడు ఇస్తారంటూ రాష్ట్ర బంజారా సేవ యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ బాలు నాయక్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. పేదల అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని, కూటమి ప్రభుత్వం ఎస్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలన్నారు. రాష్ట్రంలోని బీసీ కార్పొరే షన్ నిధులు ఎస్సీ కార్పొరేషన్ నిధులు మంజూరు చేశారన్నారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా కూడా రుణాలు మంజూరు చేసి గిరిజనులను ఆదుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పేదలకే కేటా యించాలని కోరారు. రాష్ట్రంలో మైదాన ప్రాంతంలోని ఏజెన్సీ ప్రాంతంలో అనేక మంది గిరిజనులు డిగ్రీలు చేసినప్పటికీ ఉద్యోగాలు రాక వయోపరిమితి దాటిపోయి అనేక ఇబ్బం దుల గురవుతున్నారని, అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వం రుణాలు అందించాలన్నారు. వ్యవసా యంపై ఆధారపడి ఉన్న గిరిజన రైతులకు సబ్సిడీ నిధులతో ఆదుకోవాలని రైతులకు కావాల్సిన పని ముట్లు కూడా వారికి అందించి వారి అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వానికి కోరారు. రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభు త్వం గెలుపునకు ఎస్టీలు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఎస్టీలకు వెంటనే కార్పొరేషన్ ద్వారా రుణ సదుపాయం కల్పించాలని కోరారు.

# స్టేషన్ రోడ్డులో విద్యుత్తు దీపాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



యలమంచిలి, మే 6 (జనస్వరం) : పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్ నుండి రైల్వే స్టేషన్ వరకు రహదారి లో గల సెంట్రల్ లైటింగ్‌ను బుధవారం ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ ప్రారంభించారు. 30 లక్షల వీఎంఆర్డీఏ నిధులతో దీనిని ఏర్పాటు చేసినట్టు ఈ సందర్భంగా తెలిపారు. రాత్రి సమయంలో ఈ రోడ్డులో విద్యుత్తు దీపాలు లేక స్టేషన్‌కు వెళ్లేవారు ఇబ్బందులు పడేవారు. ఈ మార్గంలో దొంగ లు హల్చల్ చేసేవారు. రాత్రులు మందుబాబులు ప్రయాణికులను ఇబ్బందులు పెట్టేవారు. రోడ్డు విస్తరించి దీపాలు ఏర్పాటు చేయడంతో ప్రయాణికుల ఈ కష్టాలు తీరాయి. అదే విధంగా పట్టణ ప్రజలకు ప్రధాన సమస్యగా మారిన యానాద్రి కాలువలో పూడి కలు తీయించి కాలువ నిర్మాణంకు సుమారు రూ. 2,73 కోట్లు నిధులు పనులకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్పర్సన్ పిల్ల రమకుమారి మున్సిపల్ కమీషనర్ ప్రసాద్ రాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సత్యవేడులో పరిశ్రమల స్థాపనకు శ్రీకారం

**- రాష్ట్ర అభివృద్ధిపై లోకేష్ చిత్తశుద్ధి చర్యలు**

**- శాప్ చైర్మన్ రవినాయుడు**



**చిత్తూరు, మే 6 (జనస్వరం) :** రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని శాప్ ఛైర్మన్ అనిమినీ రవినాయుడు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొ న్నారు. సత్యవేడు నియోజకవర్గంలో మే 7, 8 తేదీల్లో నారా లోకేష్ పర్యటనను దృష్టిలో ఉంచుకొని, ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. "రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశా లను కల్పించేందుకు పరిశ్రమల వృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఇప్పటికే మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించాం," అని రవినాయుడు వివరించారు. ఈ సందర్భంగా అధి కారులకు తగిన సూచనలు ఇచ్చినట్లు కూడా చెప్పారు. రానున్న రోజుల్లో సత్యవేడు నియోజకవర్గం పరిశ్రమల హబ్‌గా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందని చెప్పారు.


# ఎన్టీఆర్ జన్మదినోత్సవాన్ని "తెలుగు జాతి ఆత్మగౌరవం దినోత్సవం"గా నిర్వహించాలి

**తెలుగు శక్తి విజ్ఞప్తి**




**నర్సీపట్నం, మే 6 (జనస్వరం) :** శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడును కలి సిన తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, స్వర్గీయ డా. నంద మూరి తారక రామారావు (ఎన్టీఆర్) జన్మదినాన్ని "తెలుగు జాతి ఆత్మగౌరవం దినోత్సవం"గా ప్రక టించమని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా, ఎన్టీఆర్ జీవితం, ఆయన ఉవ్వెత్తున నిలిచిన ప్రజాక్షేత్ర మార్పులు, తెలుగు జాతి గౌరవం కోసం చేసిన కృషి గురించి బి.వి.రామ్ మాట్లాడారు. ఎన్టీఆర్ ప్రజారంజక పాలన, తెలుగు చలనచిత్ర రంగంలో చేసిన కృషి, సామాజిక సంక్షేమం కోసం తీసుకున్న అనేక నిర్ణయాలను గుర్తు చేస్తూ, ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహించడం ప్రజలకు అర్థవంతమైన సందేశం అందించడమే కాకుండా, తెలుగు భాష, సంస్కృతీ సంరక్షణలో కూడా ముఖ్యమైన దిశగా దారితీస్తుందని అభిప్రాయపడ్డారు. "నిజంగా, ఎన్టీఆర్ అనేక సంస్కృతిక కార్యక్ర మాలు, సమాజానికి కీలకమైన సంక్షేమ పథకాలను అమలు చేసి, తెలుగు జాతికి గౌరవాన్ని అం దించారు. ఆయన తన జీవితకాలంలో తీసుకున్న కృషి, మనసుల్ని గెలుచుకున్న ప్రజా నాయకత్వం మా దేశం రాజకీయ సాంకేతికతను మార్చింది," అని చెప్పారు. శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఈ విజ్ఞప్తిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ కార్యక్రమంగా ప్రకటించే విధంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్. నాయుడు, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా కార్యదర్శి వి.పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు రాష్ట్ర పండుగ హెూదా



**పుట్టపర్తి, మే 6 (జనస్వరం) :** నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతోత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేసింది. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ చేతన్ సహకారంతో మంగళవారం అధికారిక జీవో విడుద లైంది. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించేం దుకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్‌లను కలిసి విన్నవించారు. అలాగే, కలెక్టర్ చేతన్ చురుకైన చర్యలతో ఈ నిర్ణయం వేగవంతమైంది. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున, సత్యసాయి భక్తుల తరపున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, జిల్లా ఇన్చార్జి మంత్రి అన గాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ చేతన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా భగ వాన్ శ్రీ సత్యసాయి ఆశీస్సులతో సత్యసాయి జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని వారు ఆకాంక్షించారు.

# మే 7 నుంచి రేషన్ కార్డు దరఖాస్తుల ప్రారంభం

**ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన**



**ఏలూరు, మే 6 (జనస్వరం) :** రాష్ట్రవ్యాప్తంగా మే 7 నుంచి రేషన్ కార్డు దర ఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించి నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్, జనసేన పార్టీ ఏలూరు నియో జకవర్గ ఇంచార్జీ రెడ్డి అప్పలనాయుడు సూచించారు. ఏలూరులో మంగళ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కొత్తగా రేషన్ కార్డులు అవసరమైన వారు, అలాగే కార్డుల్లో కుటుంబ సభ్యుల చేర్చడం, తొలగించడం వంటి మార్పులు చేయాల్సినవారు ఈ ప్రక్రియలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం అంది స్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని రెడ్డి అప్పలనాయుడు కోరారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ముద్దాడ గణేష్ భవాని



**పాలకొల్లు, మే 6 (జనస్వరం) :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ముద్దాడ గణేష్ భవాని నియమితులయ్యారు. ఈ మేరకు నియా మక పత్రాన్ని సంఘ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా గణేష్ భవాని స్వయంగా అందు కున్నారు. ఈ సందర్భంగా గణేష్ భవాని ముద్దాడ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలను, తన భుజస్కం దాలపై ఉంచిన తమ నేత ఆర్ కృష్ణయ్య కు రుణపడి ఉంటానన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని, బీసీ కులాల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తానని తెలిపారు. గణేష్ భవానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవి లభించడం పట్ల, మంత్రి నిమ్మల రామానా యుడు, మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్య నారాయణ, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, రాజ్యసభ సభ్యులు పాకా వేంకట సత్యనారా యణ, మాజీమంత్రి కారుమూరి వేంకట నాగే శ్వరరావు, మాజీ ఎమ్మెల్సీలు అంగర రామ్మోహన్, మేకా శేషబాబు, గుణ్ణం నాగబాబు తదితరులు హర్షం వ్యక్తం చేశారు

# విద్యుత్ శాఖ ఎస్.ఈ. సంపత్ కుమార్ మర్యాదపూర్వకంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ను కలిశారు



**అనంతపురం, మే 6 (జనస్వరం) :** నూతనంగా బాధ్యత చేపట్టిన శ్రీ సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్ మంగళవారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కు సన్మానం తెలియజేస్తూ బొకే అందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ మరియు ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి అమ్మవారి తీర్థోత్సవం



**ఏలూరు, మే 7 (జనస్వరం) :** ఆర్యవైశ్య సంఘ కులదైవమైన శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి మహెూత్సవాల్లో భాగంగా మంగళవారం గజ్జెల వారి చెరువు వద్ద నిర్వహించిన "తెప్పోత్సవం" కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి ముఖ్య అతి థులుగా ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు, ఏలూరు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ సీనియర్ నేత అంబికా కృష్ణ హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పట్టణ ఆర్యవైశ్య సంఘ యువ జన అధ్యక్షుడు ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘం నాయ కులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవ వేదిక నిండా భక్తి భావం వెల్లివిరిసింది. అమ్మవారికి ఘనంగా తీర్థోత్సవం నిర్వహించడంతో భక్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

# గిరిజన సంగమేశ్వర కాలనీలో బొబ్బేపల్లి సురేష్ నాయుడు పర్యటన



**సర్వేపల్లి, మే 6 (జనస్వరం) :** నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు, సర్వేపల్లి నియోజకవర్గంలోని మనుబోలు మండలంలోని గిరిజన సంగమేశ్వర కాలనీని పర్యటించి, అక్కడి గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా, బొబ్బేపల్లి సురేష్ నాయుడు "కూటమి ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో ముందుండి పేద గిరిజనుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తుంది" అని తెలిపారు. అలాగే, సంగమేశ్వర గిరిజన కాలనీలో కొంతమందికి ఇళ్ల పట్టాలు లేవని, ఒక కిడ్నీ బాధితుడు మంచంలోనే ఉంటున్నాడని, ఇక్కడి పిల్లలు మనుబోలు వెళ్లేందుకు బాడుగ ఆటోలో వెళ్లే పరిస్థితి ఉందని గిరిజనులు చెప్పారనీ చెప్పారు. ఈ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వీరి సమస్యలను వందలివేలకు పరిష్కరించేందుకు జోరుగా కృషి చేస్తామంటూ హామీ ఇచ్చారు. అలాగే, "సర్వేపల్లి నియోజకవర్గంలోని 117 పంచాయతీలలోని పేద గిరిజనులకు, విద్య, వైద్యం, నివాసం వంటి అవసరాలపై కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారాలు అందిస్తుందని" తెలిపారు. ఈ కార్యక్రమంలో పోట్లూరు సుబ్రహ్మణ్యం, స్థానిక మనుబోలు మండల నాయకులు కంటే సుధాకర్, గండు ఆనంద్, శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఫర్జానా బేగంను కలిసిన మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ నాయకులు



**విజయవాడ, మే 6 (జనస్వరం) :** మొదటిసారిగా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల ఈడీ ఫర్జానా బేగంని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన నేతలు, తాజాగా కూటమి ప్రభుత్వమే ముస్లిం మైనార్టీ రుణాలు విడుదల చేసిన విషయం గురించి చర్చించారు. ఈ సందర్భంగా, రుణాల లబ్ధిదారులు ఆన్లైన్లో కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారని, వీటిపై తగిన చర్యలు తీసుకోవాలని, వాటిని ఈడీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలపై స్పందించిన ఫర్జానా బేగం, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వాటిని పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ పైజాన్, ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎండి అప్సర్, ఉమ్మడి కృష్ణా జిల్లా మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ హాఫీజ్ రహిమాన్, ఉమ్మడి కృష్ణా జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు అబ్దుల్ మాబుద్, మైలవరం నియోజకవర్గ మైనార్టీ నాయకుడు సయ్యద్ ఫరహాన్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం, ఫర్జానా బేగంను శాలువాతో సత్కరించారు.

## జనసేన పార్టీ నాయకులు వద్రాణం హరిబాబుకు అభినందనలు



గుంటూరు, మే 6 (జనస్వరం) : ఉమ్మడి గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సోసైటి ఛైర్మన్‌గా నియమితులైన వద్రాణం హరిబాబు నాయుడిని జనసేన పార్టీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పు వెంకటరత్తయ్య మాట్లాడుతూ, "తెలుగు దేశం పార్టీలో మొదటి నుంచి సామాన్య కార్యకర్తగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి, సుశిక్షిత సైనికుడిగా పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదిగిన హరిబాబు నాయుడు, తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించారు. గన్నవరం, గుడివాడ నియోజకవర్గాల పరిశీలకులుగా పని చేసిన పిమ్మట, అనేక ఉద్యమాలలో పాల్గొని, పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి ధైర్యం ఇచ్చిన గొప్ప దార్శనికుడు" అని తెలిపారు. జనసేన పార్టీ గుంటూరు నగర కార్యదర్శి కలగంటి త్రిపురా కుమార్ మాట్లాడుతూ, "హరిబాబు నాయుడు చేసిన సేవలకు గుర్తింపుగా ఈరోజు పార్టీ అధినాయకత్వం ఆయన్ను ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిందని" తెలిపారు. 47వ డివిజన్ టీడీపీ నాయకుడు ఘంటసాల సోమశేఖర్ మాట్లాడుతూ, "ప్రతికూల పరిస్థితులలో కూడా పార్టీ కోసం కష్టపడిన హరిబాబు, పార్టీను నమ్ముకుని పనిచేసిన కారణంగా ఈ పదవి దక్కినందుకు ఆనందంగా ఉంది" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బిట్రగుంట శ్రీనివాసరావు, గున్నం సాయిబాబా, ప్రతివాడ గంగాధరరావు, పాదాల వీరాస్వామి (చిన్ని), టీడీపీ సీనియర్ నాయకులు బొబ్బిలి రామారావు, మున్సిపల్ కార్పొరేషన్ కార్మికుల నాయకులు సోమి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం చేయాలి



నెల్లూరు, మే 6 (జనస్వరం) : జిల్లా సీతారామపురం మండలంలోని బసినేనిపల్లి గ్రామం, ఎసీ నగర్ గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యతపై ర్యాలీ నిర్వహించారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ డి. మాలకొండయ్య ఆదేశాల మేరకు, మండల పరిధిలో ప్రకృతి వ్యవసాయం మోడల్ మేకర్ మల్లెల సురేష్, యూనిట్ ఇంచార్జి బక్కా రవి ఆధ్వర్యంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ 2025-26 కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం సాగింది. ర్యాలీ అనంతరం గ్రామ సభలో పాల్గొన్న రైతులు, మహిళా సభ్యులకు ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాధాన్యతను వివరించారు. మొదట పీఎం డీఎస్ 30 రకాల విత్తనాలతో పంట సాగు చేయాలని, అనంతరం ఖరీఫ్, రబీ సీజన్ల లో కనీసం ప్రతి ఎకరాలో ఐదు రకాల పంటలు వేసుకోవాలని సూచించారు. పెరటి తోటలు పెంపకం, ఏటీఎం, ఏ గ్రేడ్ మోడల్స్ ఏర్పాటుచేసుకోవడం ద్వారా రైతులు మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం మెరుగవుతుందని, ఉత్పత్తి ఖర్చులు తగ్గుతాయని, ఆరోగ్యకరమైన పోషక విలువలతో కూడిన ఆహారం అందుబాటులోకి వస్తుందని రైతులకు తెలియజేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంలో విశేషంగా సేవలందించిన ఆకుల శ్రీనివాసులు, ఎ. చిన్న మౌలాలి, ఆదాము, సీమోను, యెహోను లను శాలువాకప్పి సన్మానించారు. అలాగే, నలుగురు రైతులకు పీఎం డీఎస్ విత్తనాల సంచులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్2 మాలిబాబు, పద్మ, దేవసహాయం కళ్యాణ్, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముస్లింలను తప్పుగా చిత్రీకరించడాన్ని ఖండించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్



రైల్వే కోడూరు, మే 6 (జనస్వరం) : స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో కడప జిల్లా ముస్లిం జనసేన ఫోరమ్ నాయకులు పాల్గొని మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్రలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్ మాట్లాడుతూ, ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి, ముస్లింలను కించపరిచినట్లు అవతలి పార్టీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. "పవన్ కళ్యాణ్ అన్ని మతాల ప్రజలతో ఆత్మీయంగా ఉండే నాయకుడు. ఆయన్ను ముస్లిం సమాజానికి దూరం చేయాలనే కుట్రలు వమ్ముకావాల్సిందే," అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ, "పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు వేరు, భారత ముస్లింలు వేరు" అనే విషయం ప్రతి భారతీయుడికి తెలుసన్నారు. సెక్యులరిజం పేరుతో వక్రీకరించి మాట్లాడే సూడో సెక్యులరిస్టులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. జిల్లా ముస్లిం జనసేన ఫోరమ్ నాయకులు మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్‌ను మత విద్వేష నేతగా చిత్రీకరించే ప్రయత్నాలు తక్కువ స్థాయి రాజకీయాల పరాకాష్టని పేర్కొన్నారు. "ముస్లిం సమాజాన్ని తప్పుగా చూపించే ప్రయత్నాలు ఆపకపోతే, మేము పవన్ కళ్యాణ్ పక్షంలో బలంగా పోరాడుతాం" అని స్పష్టం చేశారు. వకఫ్ భూముల పరిరక్షణ పేరుతో ర్యాలీ చేస్తున్నవారు పెహల్గామ్ ఘటనపై మౌనం ఎందుకు పాటించారో చెప్పాలని ప్రశ్నించారు. ముస్లింలు పాల్గొన్న నివాళి ర్యాలీని విస్మరించటం సిగ్గుచేటన్నారు. "మీరు ముస్లిం సమాజానికి చేసిన మేలు ఏది?" అని వైసీపీ నాయకులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఆలీ పఠాన్, గౌస్ లాజమ్, షోయబ్, సిద్ధిక్, షబ్బీర్, షేక్ మహబూబ్ బాషా, రియాజ్, సుంకేసుల మస్తాన్, హుస్సేన్, షేక్ చాన్ భాష, షేక్ అబ్దుల్లా, షేక్ హటేల్, షేక్ లాలు, పగడాల వెంకటేష్, బీదం నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లాలో పర్యాటక అభివృద్ధిపై కలెక్టర్ లక్ష్మీశ్ నేతృత్వంలో సమీక్ష సమావేశం



విజయవాడ, మే 6 (జనస్వరం) : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ్ ఐఏఎస్ నేతృత్వంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో పర్యటన నిర్వాహకులు, పడవ ఆపరేటర్లు, ట్యాక్సీ సేవల నిర్వాహకుల సంఘాల ప్రతినిధులతో జిల్లా రవాణా అధికారి (డిటిఒ) శిల్పా సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయడం, పర్యాటకాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం ఈ సమావేశం ప్రధాన లక్ష్యంగా సాగింది. కుటుంబాలు, సమూహాల కోసం ఒక రోజు నుండి నాలుగు రోజుల వరకు విస్తరించిన యాత్ర ప్రణాళికలను రూపొందించారు. పర్యటన నిర్వాహకులు, ట్యాక్సీ సేవల నిర్వాహకులతో చర్చించి, ప్రదేశాలు, ప్రయాణ మార్గాలను ఖరారు చేశారు. పర్యటన ఏజెంట్ల సంఘం అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, జిల్లాలో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు పూర్తి మద్దతు అందిస్తామని పేర్కొన్నారు. కలెక్టర్ అభ్యర్థన మేరకు వారు తమ కమిషన్‌ను మాఫీ చేయడానికి అంగీకరించారు. అమరావతి పడవ క్లబ్ తరఫున, ఆరేళ్ల లోపు పిల్లలకు ఉచిత పడవ ప్రయాణాలు, పెద్దలకు తగ్గింపు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రకటించారు. పట్టభద్ర పర్యటన మార్గదర్శకురాలు చంద్రిక కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. మార్గదర్శకులకు ఉచిత ధ్రువీకరణ పత్రాలను అందించనున్నారు. ట్యాక్సీ డ్రైవర్లకు ప్రవర్తనా శిక్షణ తరగతులు ఉచితంగా నిర్వహించనున్నట్లు సమాచారం. అలాగే, వారి సేవల ధరల పట్టికలను నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని కలెక్టర్ లక్ష్మీశ్ సూచించారు. హోటళ్ల యాజమాన్యం, పర్యటన నిర్వాహకులు కలెక్టర్ చొరవకు మద్దతు ప్రకటించి, జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే పని కోసం తమ సంపూర్ణ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు హామీ ఇచ్చారు.

# రూ.5 వేల కోట్లు 2 వేల ఉద్యోగాలు

- శ్రీసిటీలో ఏర్పాటు కానున్న 'ఎల్‌జీ' యూనిట్
- రేపు మంత్రి లోకేశ్ శంకుస్థాపన
- 839 కోట్లతో మరో 5 అనుబంధ యూనిట్లు




అమరావతి, మే 6 (జనస్వరం) : రాష్ట్రంలో మరో పరిశ్రమ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ప్రపంచ ప్రసిద్ధ ఎలక్ట్రానిక్స్ సంస్థ ఎల్‌జీ రూ.5,001 కోట్ల పెట్టుబడితో తిరుపతి జిల్లా శ్రీసిటీలో ఒక తయారీ యూనిట్‌ను, మరో రూ.839 కోట్లతో ఐదు అనుబంధ యూనిట్లను ఏర్పాటు చేయనుంది. వీటికి రాష్ట్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ, విద్యా శాఖల మంత్రి లోకేశ్ గురువారం భూమిపూజ చేయనున్నారు. ఎల్‌జీ సంస్థ ఇక్కడ అంతర్జాతీయ స్థాయిలో ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషిన్‌లు సహా ఇతర ఎలక్ట్రానిక్ గృహోపకరణాల తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేయనుంది. రానున్న మూడేళ్లలో వివిధ దశల్లో రూ.5,001 కోట్లతో తమ యూనిట్‌ను స్థాపించనుంది. ఈ యూనిట్ ద్వారా 2 వేల ఉద్యోగాలు ఇస్తామని ఎల్‌జీ ఇప్పటికే పేర్కొంది. గత ఏడాది సెప్టెంబరులో జపాన్ నుంచి వచ్చిన ఎల్జీ కంపెనీ ప్రతినిధులు మంత్రి లోకేశ్‌తో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్నేహపూర్వక పెట్టుబడి విధానాలపై ఆకర్షితులమయ్యామని ఈ సందర్భంగా వారు వెల్లడించారు. రాయలసీమను ఎలక్ట్రానిక్స్ హబ్‌గా మార్చేందుకు, ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెసను స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా అమలు చేస్తున్న విధానాల గురించి మంత్రి లోకేశ్ వారికి వివరించారు. దీంతో ఎల్‌జీ సంస్థ మౌలిక సదుపాయాలతో కూడిన సెజ్‌గా ప్రఖ్యాతిగాంచిన శ్రీసిటీలో ఎయిర్ కండిషనర్ల తయారీ యూనిట్‌ను స్థాపిస్తామని వెల్లడించింది.

**రాష్ట్రానికి తరలివస్తున్న పరిశ్రమలు :**
కూటమి ప్రభుత్వం ఏర్పడిన 11 నెలల్లోనే దాదాపు రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులతో 5,00,000 ఉద్యోగాల కల్పన జరిగేలా పలు కంపెనీలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్రానికి ఇప్పటికే టీసీఎస్, ఎన్‌టీపీసీ, టాటా పవర్, రిలయన్స్ సీబీజీ ప్లాంట్లు వచ్చాయి. రిలయన్స్ గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.65,000 కోట్ల విలువైన 500 యూనిట్లు ఏర్పాటు చేయబోతోంది.

**సత్యవేడులో లోకేశ్ రెండ్రోజుల పర్యటన :**
మంత్రి నారా లోకేశ్ బుధ, గురువారాల్లో తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. గురువారం ఉదయం ప్రజాదర్బార్ నిర్వహించి, అనంతరం రోడ్డుమార్గాన బయలుదేరి 11 గంటలకు శ్రీసిటీకి చేరుకుని, అక్కడ ఎల్‌జీ పరిశ్రమ భూమి పూజలో పాల్గొంటారు.

## పీఎస్ఆర్‌కు నాలుగు న్యాయ ములాఖత్‌లు

విజయవాడ, మే 6 (జనస్వరం) : ముంబై నటి కాదంబరి జెత్వాని కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులుకు జైలులో ములాఖత్‌ల సంఖ్య పెరిగింది. ఆయన తన న్యాయవాదిని కలుసుకునేందుకు వారంలో నాలుగు ములాఖత్‌లను మంజూరు చేస్తూ విజయవాడ మూడో అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు మంగళవారం ఆదేశాలు ఇచ్చింది. సీఐడీ కస్టడీ ముగిసిన తర్వాత పీఎస్ఆర్‌ను న్యాయాధికారి ముందు ప్రవేశపెట్టినప్పుడు ములాఖత్‌ల అంశాన్ని ప్రస్తావించిన విషయం తెలిసిందే. తనకు ఐదు ములాఖత్‌లు ఉంటే వాటిని రెండుకు కుదించారని న్యాయాధికారికి చెప్పారు. దీనిపై మెమో దాఖలు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈమేరకు వేసిన పిటిషన్‌ను విచారించిన న్యాయాధికారి టి.తిరుమలరావు వారంలో నాలుగుసార్లు న్యాయవాదితో ములాఖత్ అవ్వడానికి పీఎసఆర్‌కు అవకాశం కల్పించారు. పడుకోవడం కోసం ఆయనకు బెడ్, తలగడ ఇవ్వాలని ఆదేశించారు.

## రోజంతా కరెంటు ఇవ్వాల్సిందే

**విద్యుత్ సంస్థలకు సీఎస్ విజయానంద్ ఆదేశం**



అమరావతి, మే 6 (జనస్వరం) : వేసవిలో విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న తరుణంలో వినియోగదారులకు ఇబ్బంది లేకుండా రోజంతా కరెంటు సరఫరా చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ విద్యుత్ పంపిణీ సంస్థలను ఆదేశించారు. మంగళవారం ఏపీ జెన్కో ఎండీ కేవీఎన్ చక్రధరబాబు, ట్రాన్స్‌కో జేఎండీ కీర్తి చేకూరి, ట్రాన్స్‌కో డైరెక్టర్ ఏకేవీ భాస్కర్ ఇతర అధికారులతో విజయానంద్ సమీక్ష నిర్వహించారు. విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని ఏపీజెన్కోకు చెందిన థర్మల్, హైడల్ కేంద్రాలతో సహా.. సౌర, పవన, కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్థలు, హెచ్‌పీసీఎల్ వంటి పునరుద్పాదక ఇంధన వనరులు, ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్, విద్యుత్ ఎక్స్‌చేంజ్‌ల నుంచి కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్ర డిస్కమ్‌లు ప్రత్యేకంగా.. ఉదయం, సాయంత్రం పీక్ సమయాల్లో పవర్ స్వాపింగ్ ద్వారా డిమాండ్‌ను తట్టుకునేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఏప్రిల్ 30 నుంచి మే 4వ తేదీ వరకూ డిమాండ్‌కు తగ్గ విద్యుత్‌ను సరఫరా చేయగలిగామని విజయానంద్ సంతృప్తి వ్యక్తం చేశారు.

## సమాచార కమిషన్ పై సర్కారు సీరియస్

**విచారణ చేపట్టిన సీఎస్**

అమరావతి, మే 6 (జనస్వరం) : సమాచార కమిషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన వ్యవహారాన్ని ప్రభుత్వం సీరియ్‌సగా పరిగణించింది. అఖిల భారత సర్వీసు అధికారిని తన కార్యాలయంలోకి వెళ్లనీయకుండా అడ్డుకోవడాన్ని ప్రభుత్వం తీవ్రంగా భావించింది. కమిషన్ సెక్రటరీ గదికి తాళాలు వేయడంతోపాటు, ప్రభుత్వం నియమించిన సెక్రటరీని లోపలికి వెళ్లనీయకుండా బయట వేచి ఉండేలా చేయడంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ విచారణ చేపట్టారు. కమిషన్ కార్యాలయం నుంచి ఇద్దరు ఉద్యోగులను మంగళవారం పిలిపించి, కార్యాలయంలో సోమవారం ఏం జరిగిందన్న సమాచారం సేకరించారు. కార్యాలయంలో ఏం జరుగుతోందో తెలుసుకునేందుకు కొన్ని ప్రశ్నలు వేసినట్లు తెలుస్తోంది. జరిగిన విషయాన్ని ఆ ఉద్యోగులు సీఎసకు వివరించారు. మరోవైపు సోమవారం జరిగిన పరిణామాలపై కొత్త సెక్రటరీ ఆంజనేయులు సీఎసకు కాన్ఫిడెన్షియల్ నివేదికను అందించారు. మరోవైపు ఆంజనేయులు బుధవారం ఉదయం సీఎస్ విజయానంద్‌ను నేరుగా కలిసి కమిషన్ కార్యాలయంలో జరుగుతున్న విషయాలన్నీ వివరించనున్నారు.

## ఢిల్లీ విమానాశ్రయంలో తోపుదుర్తి

- గుర్తించిన పోలీసులు.. వాట్సాప్‌లో నోటీసులు
- 14 రోజుల్లో విచారణకు రావాలని సూచన
- హెలికాప్టర్ పైలట్‌కు మూడో నోటీసు
- 12న వ్యక్తిగతంగా హాజరు కావాలని స్పష్టీకరణ

ధర్మవరం/చెన్నేకొత్తపల్లి, మే 6 (జనస్వరం) : శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలంలో గత నెల 8న జగన్ పర్యటన సమయంలో కుంటిమద్ది హెలిప్యాడ్ వద్ద చోటు చేసుకున్న ఘటన దర్యాప్తులో పోలీసులు దూకుడు పెంచారు. అజ్ఞాతంలో ఉన్న ప్రధాన నిందితుడు, వైసీపీ రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి మంగళవారం ఢిల్లీ విమానాశ్రయం లాంజ్‌లో ఉన్నట్లు గుర్తించారు. దీంతో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3) కింద ఆయనకు వాట్సాప్ ద్వారా నోటీసులు పంపించారు. 14 రోజుల్లో రామగిరి సర్కిల్ కార్యాలయంలో విచారణకు రావాలని సూచించారు. బుధవారం అనంతపురంలోని ఆయన ఇంటికి వెళ్లి వ్యక్తిగతంగానూ నోటీసులిస్తామని పోలీసులు తెలిపారు. అరెస్టు భయంతో అజ్ఞాతంలోకి వెళ్లిన ఆయన.. ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించగా.. ఆయనకు నోటీసులిచ్చి విచారించాలని పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. అదే సమయంలో దర్యాప్తునకు సహకరించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకోవచ్చని కూడా స్పష్టంచేసింది. అయినా ఆయన పోలీసులకు అందుబాటులోకి రాలేదు. మరోవైపు.. ఆ రోజు హెలికాప్టర్ పైలట్ అనిల్ కుమార్‌కు పోలీసులు మూడోసారి నోటీసు పంపారు. 12న రామగిరి సర్కిల్ కార్యాలయంలో వ్యక్తిగతంగా హాజరు కావాలని స్పష్టంచేశారు. అనిల్‌కుమార్ మొదటి రెండు నోటీసులకు స్పందించినా.. విచారణకు రాలేదు. వర్చువల్‌గా హాజరయ్యేందుకు అవకాశమివ్వాలని కోరగా.. పోలీసులు నిరాకరించారు.


## ఎమ్మెల్యే సుజనా చౌదరి కుడి భుజానికి గాయం

**ఐదారు ముక్కలైన ఎముక .. కిమ్స్‌లో శస్త్ర చికిత్స**

హైదరాబాద్ సిటీ, మే 6 (జనస్వరం) : విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి కుడి భుజానికి తీవ్ర గాయమైంది. లండన్ పర్యటనలో ఉన్న ఆయన ఆదివారం ఓ సూపర్ మార్కెట్‌లో ప్రమాదవశాత్తూ కిందపడిపోయారు. కుడి భుజం వద్ద ఎముక విరగడంతో శస్త్రచికిత్స కోసం హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. మంగళవారం ఉదయం ఆయన్ను బేగంపేటలోని కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి ఎండీ, చీఫ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ ఏవీ గురవారెడ్డి నేతృత్వంలో నలుగురు డాక్టర్ల బృందం అవసరమైన పరీక్షలు చేశారు. భుజంలో ఎముక ఐదారు ముక్కలైనట్లు గుర్తించారు. నాలుగు గంటల పాటు జరిగిన శస్త్రచికిత్స విజయవంతమైందని గురవారెడ్డి తెలిపారు. నెల నుంచి రెండు నెలల పాటు ఫిజియోథెరపీ అవసరమన్నారు. ఆ తర్వాత ఆయన ఆ చేతితో అన్ని పనులూ యథావిధిగా చేసుకోవచ్చని చెప్పారు.

## వైసీపీ హయాంలో నేతన్న నేస్తంలో సగభాగం ఆ పార్టీ గూండాలకే

- కూటమి ప్రభుత్వం రాకతో చేనేతలకు స్వర్ణయుగం : మంత్రి సవిత
- ఎమ్మిగనూరులో మెగా టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన



ఎమ్మిగనూరు, మే 6 (జనస్వరం) : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేనేతల కోసం ప్రవేశపెట్టిన నేతన్న నేస్తం పథకంలో 50 శాతం మాత్రమే చేనేతలకు ఇవ్వగా మిగిలిన సగాన్ని అనర్హులు, వైసీపీ గూండాలకే ఆ ప్రభుత్వం ఇచ్చిందని' మంత్రి సవిత ఆరోపించారు. మంగళవారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం బనవాసి వద్ద 77 ఎకరాల్లో మెగా టెక్స్‌టైల్ పార్కుకు రాష్ట్ర మంత్రులు సవిత, టీజీ భరత్, ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ, 'జగన్ తన ఐదేళ్ల కాలంలో చేనేతలకు ఏం చేశాడు? కేవలం 83వేల మందికి నేతన్న నేస్తం ఇస్తున్నట్లు చెప్పి అందులో సగం వైసీపీ గూండాలకు ఇచ్చారు. చేనేతలకు 365 రోజులు ఉపాధి కల్పించాలని మంత్రి లోకేశ్ చెప్పారు. అందులో భాగంగానే మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేస్తున్నాం. మన రాష్ట్రానికి రూ.348 కోట్లు కేటాయించి, చేనేతల అభివృద్ధికి ప్రధాని మోదీ బాటలు వేశారు' అని అన్నారు. జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఏపీఐసీసీ సీఈ ప్రసాద్, ఎమ్మెల్యే పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణాదిలో అతిపెద్ద మహీంద్రా షోరూమ్

**విజయవాడలో ఏర్పాటు**

విజయవాడ, మే 6 (జనస్వరం) : ఆటోమొబైల్ రిటైల్ సంస్థ ఆటోమోటివ్ మానుఫ్యాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏఎంపీఎల్) దక్షిణ భారత్‌లోనే అతిపెద్ద మహీంద్రా డీలర్‌షిప్ షోరూమ్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఏర్పాటు చేసింది. విజయవాడలోని ఎనికేపాడులో రూ.15 కోట్లతో 1.03 లక్షల చదరపు అడుగుల్లో ఈ షోరూమ్‌ను నెలకొల్పినట్లు ఏఎంపీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజీవ్ సంఘ్వీ తెలిపారు. అత్యాధునిక 3ఎస్ (సేల్స్, సర్వీస్, స్పేర్స్) సేవలు ఇక్కడ అందుబాటులో ఉంటాయన్నారు.

## ఉక్కు యాజమాన్యానికి షర్మిల డెడ్‌లైన్

**20 లోగా తొలగించిన కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి**




కూర్మన్నపాలెం(విశాఖపట్నం), మే 6 (జనస్వరం) : తొలగించిన కాంట్రాక్టు కార్మికులను ఉక్కు కర్మాగారం యాజమాన్యం ఈ నెల 20వ తేదీలోపు విధుల్లోకి తీసుకోవాలని, లేనిపక్షంలో 21 నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేస్తానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హెచ్చరించారు. స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కూర్మన్నపాలెం జంక్షన్‌లో కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. కార్మికులకు సంఘీభావంగా ఉదయం 11.30 నుంచి సాయంత్రం 3 గంటల వరకూ దీక్షలో పాల్గొన్నారు. ఉక్కు పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, జె.అయోధ్యరామ్ ఆమెకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు.